بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 7
సంచిక : 45
వార్షిక చందా 600/-రూ॥

10 నవంబర్ 2022 క్రీ, శ. 14 రబీఉస్సాని 1444 హి,ఖ. 10 నభువ్వత్ 1401 హి, శ.


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

قُلۡ یٰۤاَیُّہَا النَّاسُ
اِنِّیۡ رَسُوۡلُ اللّٰہِ اِلَیۡکُمۡ جَمِیۡعَۨا
الَّذِیۡ لَہٗ مُلۡکُ السَّمٰوٰتِ وَالۡاَرۡضِ
لَاۤ اِلٰہَ اِلَّا ہُوَ یُحۡیٖ وَیُمِیۡتُ (الاعراف:159)

**అనువాదం:** నీవు ఇట్లనుము “ ఓ మానవులరా! నిశ్చయముగా నేను మీరందరి వైపు అల్లాహ్ ప్రవక్తగా వచ్చిన వాడను. భూమ్యాకాశముల ప్రభుత్వము అతనిదే. అతనికి తప్ప మరో ఆరాధ్యుడు లేడు. అతడు బ్రతికించును. చంపును కూడ.

**(ఆరాఫ్: 159).**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

నా ప్రవక్తుత్వము నా ఆత్మ వలన కాక ముహమ్మద్, అహ్మద్ వలన గలదు. ప్రవక్తలో లీనమైనందుకు నాకీ నామము లభించినది. అందుకే ఖాతమున్నబియ్యీన్ భావములో తేడా రాలేదు. కాని ఈసా అలైహిస్సలాం అవతరించడంతో తప్పక తేడా వచ్చును.

**హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:**

మన జమాఅత్‌లోని కొందరికి మా ప్రకటన, నిదర్శనములు పూర్తిగా తెలియవు. పుస్తకములను శ్రద్ధగా తిలకించే అవకాశము కూడ వారికి లభించలేదు. వారొక చెప్పుకోదగ్గ సమయము వరకు మా సహవాసములో యుండి తమ అవగాహనను పూర్తి చేసుకోలేదు. కనుక వారు కొందరు వ్యతిరేకుల ద్వారా ఒక విమర్శకు వాస్తవ విరుద్ధమైన సమాధానమిత్తురు. అందుకే సత్యవంతులైనను వారికి అవమానము ఎదురగుచుండును. గత కొద్ది రోజుల క్రితం ఒక వ్యతిరేకి విమర్శించుచు ఒక సభ్యునితో మీరు బైఅత్ చేసిన వ్యక్తి సందేశహరుడను, ప్రవక్తనని ప్రకటించినాడని అనెను. ఇది సరికాదని ఖరాఖండిగా సమాధానమివ్వబడెను. వాస్తవానికి ఇటువంటి సమాధానము సరియైనది కాదు. అల్లాహ్ తరపున నాపై అవతరించుచున్న పవిత్ర సువార్తవాణిలో ఒక్క సారి కాదు వందల సార్లు ప్రవక్త, అవతారపురుషుడు, సందేశహరుడు అనే పదములున్నవను విషయము సత్యము. ఇటువంటి పదములు లేవు అను సమాధానము ఎట్లు సరియైనది అగును. ఇప్పుడు గతము కంటే స్పష్టముగా, ఖచ్చితముగా ఈ పదములు యున్నవి. 22 సంవత్సరముల క్రితము ప్రచురితమైన బరాహీనె అహ్మదియ్యాలో ఈ పదములు తక్కువేమి లేవు. బరాహీనె అహ్మదియ్యాలో ప్రచురితమైన దైవ వాక్కులలోని ఒక దైవవాణి ఇట్లు గలదు. (బరాహీనె అహ్మదియ్య పుట 498 దర్శించుము) ఇందులో నన్ను స్పష్టముగా ప్రవక్త అని సంబోధించబడెను. మరల ఈ పుస్తకములోనే నా గురించి ఈ దైవవాణి గలదు. جَرِیُّ اللّٰہِ فِیۡ حُلَلِ الۡاَنۡبِیَآءِ అనగా సందేశహరుల రూపంలో అల్లాహ్ ప్రవక్త. (బరాహీనె అహ్మదియ్య పుట 504 దర్శించుము) మరల ఇదే పుస్తకములో ఈ సంభాషణకు సమీపములోనే ఈ దైవవాణి కూడ యున్నది. ఈ దైవవాణిలో నా పేరు ముహమ్మద్, రసూల్ అని తెలుపబడెను. బరాహీన్ పుట 557లో ఈ దైవవాణి కూడ యున్నది. “ప్రపంచమునకు ఒక హెచ్చరించు వ్యక్తి వచ్చెను”. దీనిని “ప్రపంచమునకు ఒక ప్రవక్త వచ్చెను”. అని కూడ చదువబడెను. ఇటులనే బరాహీనె అహ్మదియ్యాలో అనేక చోట్ల నన్ను ప్రవక్త అను పదముతో సంబోధించబడెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యీన్ అయినందున మరో సందేశహరుడు ఎట్లు రాగలడను ప్రశ్న తలెత్తవచ్చును. దీని సమాధానము ఇట్లు గలదు. అటులైనచో ఎటువంటి పాత లేదా క్రొత్త సందేశహరుడు రాలేడు. కనుక మీరెలా హజ్రత్ ఈసా అలైహిస్సలాంను చివరి కాలములో అవతరింపజేయుదురు. పైపెచ్చు వారిని సందేశహరులుగా నమ్ముదురు. 40 సంవత్సరముల వరకు ప్రవక్తుత్వ వాణి కొనసాగి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలమును మించునని మీ విశ్వాసము. నిస్సందేహముగా ఇటువంటి విశ్వాసము పాపమే. ఈ విశ్వాసము పూర్తిగా అసత్యమని సూక్తి وَلٰکِنۡ رَّسُوۡلَ اللّٰہِ وَخَاتَمَ النَّبِیّٖنَ, హదీసు لَا نَبِیَّ بَعۡدِیۡ సాక్ష్యమిచ్చుచున్నది. కాని మేము ఇటువంటి విశ్వాసములకు పూర్తిగా విరుద్ధము. మేము ఈ సూక్తి وَلٰکِنۡ رَّسُوۡلَ اللّٰہِ وَخَاتَمَ النَّبِیّٖنَ ని సత్యమైనదని పూర్తిగా విశ్వసింతుము. ఈ సూక్తిలో ఒక భవిష్యవాణి యున్నది. అది మా వ్యతిరేకులకు తెలియదు. అదేమనగా అల్లాహ్ పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు నుడివెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తర్వాత భవిష్యవాణీల ద్వారములు ప్రళయ దినము వరకు మూసివేయబడినవి. ఒక హిందువు, యూదుడు, క్రైస్తవుడు లేదా నామమాత్రపు ముస్లిం సందేశహరుడు అను పదమును తన కొరకు నిరూపించే అవకాశము లేదు. ప్రవక్తుత్వ కిటికీలన్ని మూసివేయబడినవి. కాని సత్య జీవితము అనగా ప్రవక్తలో లీనమగు ఒక కిటికీ తెరిచియున్నది. ఈ కిటికీ ద్వారము నుండి అల్లాహ్ వద్దకు వచ్చు వ్యక్తి అదే ప్రవక్తుత్వ దుప్పటి అనగా ముహమ్మదీయ ప్రవక్తుత్వ దుప్పటి ధరింపబడును. అందుకే అతను సందేశహరుడగుట విచిత్రము కాదు. ఎందుకనగా అతడు స్వయముగా కాక సందేశహరుని చెలిమ నుండి తన కొరకు కాక అతని వైభమునకు పొందును. అందుకే ఆకాశమున అతని పేరు ముహమ్మద్, అహ్మద్ అగును. దీని భావమేమనగా ఛాయ రూపంలో అయినా ముహమ్మద్ ప్రవక్తుత్వము మరొకరికి కాక ముహమ్మద్‌కే లభించెను. కనుక ఈసూక్తి వాస్తవానికి ఇట్లు గలదు.

నా ప్రవక్తుత్వము నా ఆత్మ వలన కాక ముహమ్మద్, అహ్మద్ వలన గలదు. ప్రవక్తలో లీనమైనందుకు నాకీ నామము లభించినది. అందుకే ఖాతమున్నబియ్యీన్ భావములో తేడా రాలేదు. కాని ఈసా అలైహిస్సలాం అవతరించడంతో తప్పక తేడా వచ్చును. నిఘంటువు ప్రకారము అల్లాహ్ నుండి ఒక విషయము తెలుసుకొని పరోక్ష వార్తనందించు వ్యక్తి సందేశహరుడను విషయము కూడ గుర్తుంచుకోవలెను. ఎక్కడెక్కడ ఈ అర్థము వచ్చునో అక్కడక్కడ సందేశహరుడను పదము కూడ వినియోగించవచ్చును. సందేశహరుడు ప్రవక్త కావలెనను నిబంధన గలదు. ఈ لَا یُظۡہِرُ عَلٰی غَیۡبِہٖۤ اَحَدًا ۙ اِلَّا مَنِ ارۡتَضٰی مِنۡ رَّسُوۡلٍ సూక్తి నిరోధించునందున అతడు ప్రవక్త కానిచో పవిత్ర పరోక్ష విషయము అతనికి లభించదు. ఈ భావములో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తర్వాత సందేశహరున్ని నిరాకరించినచో ఈ సమాజము దైవవాణి, దైవసంభాషణ అదృష్టము కోల్పోయినదని విశ్వసించుట తప్పనిసరి అగును.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(2227) హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: అల్లాహ్ ఇలా తెల్పుచున్నాడు. ముగ్గురు వ్యక్తులతో నేను ప్రళయ దినమున తగాద పడుతాను. ఒకరు నా పేరుతో ఒకరికి వాగ్దానం చేసి ఆ వాగ్దానాన్ని నెరవేర్చక పోయిన వ్యక్తి, మరొకరు ఒక స్వతంత్ర వస్తువును విక్రయించి వచ్చిన ధనమును తనపై ఖర్చు చేసుకున్నవ్యక్తి, ఇంకొకరు ఒక వ్యక్తిని కూలికి పిలిచి, అతనితో పని పూర్తిగా చేయించుకొని అతని కూలిని అతనికి ఇవ్వకుండా కాలయాపన చేసిన వ్యక్తి.

(2259) హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్‌హా ఇలా ఉల్లేఖించారు. వారు ఇలా తెలిపారు. ఒక రోజు నేను ఓ రసూలుల్లాహ్! నాకు ఇద్దరు పొరుగువారు ఉన్నారు. ఆ ఇరువురిలో నేను ఎవరికి బహుమానంను పంపవలెను? అని అడిగాను. అందుకు హుజూర్ (స) “ ఆ ఇరువురిలో ఎవరి గుమ్మం నీ ఇంటికి సమీపంలో ఉంటుందో వారికి పంపుము” అని తెలిపారు.

(2261) హజ్రత్ అబూమూసా అష్రీ రజి ఇలా ఉల్లేఖించారు. నేను (యమన్ నుండి) దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నారు. నాతో పాటు అష్అర్ తెగకు చెందిన ఇద్దరు వ్యక్తులు కూడ ఉన్నారు. (వారు ఏదో యాచించడానికి వచ్చారు. కావున దానిని గూర్చి వారు ఆం హజ్రత్ సల్లల్లాహుఅలైహి వసల్లంను అడిగారు) అప్పుడు నేను వీరు ఇద్దరు ఇలా అడుగుతారని నాకు తెలియదని విన్నవించుకున్నాను. అందుకు హుజూర్ (స) ఇలా అన్నారు. మేము ఇలాంటి వారిని అనగా ఆపనిని గూర్చి ఆకాంక్షించే వారిని పనిలో పెట్టుకోము. (కథకుడు ఇలా తెలిపాడు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సంభాషిస్తూ ) లన్ నస్‌తఅమిల అని గాని లేదా లా నస్‌తఅమిలు అని ఉండ వచ్చును. **(బుఖారి కితాబుల్ బుయూఉ సంపుటి4, ప్రచురణ 2008).**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

**ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు రిజ్వానుల్లాహ్ అజ్మయీన్‌లను ఉద్దేశించి ఇలా అన్నారు. నేను మీకు చాలా ఆదేశాలను చేశాను. కాని నేనులా సమయంలో మీలోని స్వచ్ఛమైన వ్యక్తిత్వం గల వ్యక్తులలో కూడ ప్రశ్నించే విధానమును చూశాను. కాని హ్రజత్ అబూబకర్ రజిలో మాత్రం ఈ స్ఫూర్తి లేకుండెను.**

**ఆఁ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వైభవోపేతమైన ఖలీఫా రాషిద్ హ్రజత్ అబూబకర్ సిద్ధీఖ్ రజియల్లాహ్ తాలా అన్హు గారి విశిష్టతలు, సుగుణాల ప్రస్తావన.**

---

**గౌ॥ సమీఉల్లాహ్ సియాల్ తహ్రీకే జదీద్‌లో వకీలు జ్జిరాత్ (వ్యవసాయ శాఖ పర్యవేక్షకులు) గా కొనసాగుచున్న మరియు క్రీ॥శే॥ అలి అహ్మద్ ముఅల్లిమ్ వఖ్ఫేజదీద్ గారి శ్రీమతి అయినా గౌ॥ సిద్ధీఖా భేగం గార్ల ప్రత్యేకతల ప్రస్తావన మరియు వారి పరోక్ష జనాజ నమాజ్‌ల ప్రకటన.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హ్రజత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 23 సెప్టెంబర్ 2022, (23 తబూక్ 1401 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

హ్రజత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హు జీవిత ఘట్టాల ప్రస్తావన కొనసాగుచున్నది. నేడు కూడ ఈ పరంపరయే కొనసాగుతుంది. హ్రజత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్హుమా ఇలా ఉల్లేఖించారు. అల్లజీన అస్తజాబూ లిల్లాహి వర్రసూలి మిన్ బఅది మా అసాబహుముల్ ఖర్హు లిల్లజీన అహ్సనూ మిన్హుం వత్తఖౌ అజ్‌రున్ అజీమ్ (ఆలే ఇమ్రాన్: 173) అనగా గాయపడిన తరువాత కూడ అల్లాహ్‌ను, ప్రవక్తను అనుసరించిన వారిలో సత్కార్యములు చేసి ధర్మబద్ధముగా వ్యవహరించిన వారికి గిప్ప ప్రతిఫలమున్నది. అనే సూక్తిని ఉద్దేశిస్తూ వారు రజి ఉర్వాతో ఇలా అన్నారు. ఓ సోదరి కుమారుడా! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఉహద్ యుద్ధం రోజున బాధ కల్గినది, ఇబ్బందికి గురైనారు. అవిశ్వాసులు తిరిగి వెళ్ళిన తరువాత వారు ఎక్కడ తిరిగి వచ్చి దాడి చేస్తారో అనే ఆందోళన హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు కల్గింది. కావున హుజూర్ (స) అవిశ్వాసుల వెనుక ఎవరు వెళ్ళుదురు? అని అడుగగా, 70 మంది అనుచరులు తమను తాము అంకితం చేసుకున్నారు. వారిలో నీ తండ్రి హ్రజత్ జుబైర్ రజి మరియు హ్రజత్ అబూబకర్ రజిలు ఉన్నారు. ఉర్వా ఇలా తెలిపారు. వారిలో హ్రజత్ అబూబకర్ రజి, హ్రజత్ జుబైర్ రజిలు కూడ ఉన్నారు. (సహ బుఖారి, కితాబుల్ మఘాజి, బాబ్ అల్లజీన అస్తజాబూ లిల్లాహి వర్రసూలీ కథనం సంఖ్య 4077)

అబూ సుఫ్యాన్ యుద్ధం ముగిసిన సమయానికి పర్వతపు సొరంగం వద్ద నిలబడి ఉన్నాడు. కావున అతడు వచ్చే సంవత్సరం బదర్ ప్రాంతంలో మరల యుద్ధం జరుగుతుంది అని వాగ్దానం చేశాడు. అందుకు ఆఁ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఆ చాలెంజ్‌ను స్వీకరించారు. అప్పుడు అబూసుఫ్యాన్ త్వరత్వరగా తన సైన్యాన్ని తీసుకొని మక్కా వైపు బయలుదేరినారు. ఆ తరువాత ఘట్టాలను గూర్చి హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఇలా తెలిపారు: " ఆఁ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు జాగ్రత కోసం హ్రజత్ అబూబకర్ రజి, హ్రజత్ జుబైర్ రజిలతో కూడి 70 మంది సైనికులతో ఉన్నట ఒక బృందాన్ని సిద్ధంచేసి ఖురైష్‌ల సైన్యం వెనకాల పంపించారు. ఇది బుఖారికి చెందిన కథనము. సాధారణ చరిత్ర కారులు ఈ విధముగా పేర్కొన్నారు. హుజూర్ (స) హ్రజత్ అలీరజిను మరి కొన్ని కథనాల ప్రకారం హ్రజత్ సయీద్ బిన్ వఖాస్ రజిలను ఖురైష్‌ల వెనుక పంపిస్తూ ఇలా సూచించారు. ఒకవేళ ఖురైష్‌లు ఒంటెలపై ప్రయాణం చేస్తూ గుర్రాలను వదిలి వేసినచో వారు మక్కావైపు వెళ్ళుచున్నారని, మదీనాపై మెరుపు దాడి చేసే ఆలోచన వారికి లేదని అర్థం. కాని ఒకవేళ వారు గుర్రాలపై ప్రయాణిస్తూ, ఒంటెలను ఖాళిగా వదిలి వేసినచో వారి ఉద్దేశం మంచిగా లేదని భావించండి. ఒకవేళ ఖురైష్‌ల సైన్యం మదీనా వైపు మరలినచో వెంటనే నాకు సమాచారాన్ని అందించండి అని వారికి గట్టిగా చెప్పారు. ఆ తరువాత హుజూర్ (స) ఎంతో ఆవేశంతో ఇలా అన్నారు. ఒకవేళ ఖురైష్‌లు మదీనాపై దాడి చేసినచో దేవుని ప్రమాణం! వారిని ఎదుర్కొని వారికి వారి దాడికి తగిన గుణపాఠంను నేర్పిస్తాము. మొత్తానికి ఆఁ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం పంపిన బృంద సభ్యులు హుజూర్ (స) ఆదేశాను సారం వెళ్ళి అతి త్వరలోనే తిరిగి వచ్చి ఖురైష్‌లు మక్కా వైపే వెళ్ళుచున్నారు అని సమాచారాన్ని అందించారు. "

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) పుట 499-500)

హ్రజత్ అనస్ బిన్ మాలిక్ రజి ఇలా ఉల్లేఖించారు: ఆఁ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత హ్రజత్ అబూబకర్ రజి హ్రజత్ ఉమర్ రజి తో మీరు నాతో పాటు ఉమ్మే అయిమన్ పరామర్శించుటకు రండి, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని పరామర్శించినట్లుగా మనం కూడ వారిని పరామర్శించుదాం అని అన్నారు. వారు అనగా హ్రజత్ అనస్ రజి ఇలా తెలిపారు: మేము వారి వద్దకు చేరుకోగా వారు మమ్ములను చూసి ఏడ్వడం ప్రారంభించారు. వారు ఇరువురు మీరు ఎందుకు ఏడుస్తున్నారు? అల్లాహ్ తాలా వద్ద ఉన్నది అతని ప్రవక్త కొరకు లాభదాయకమైనదే కదా! అని అన్నారు. అందుకు వారు ఇలా సమాధానం ఇచ్చారు. అల్లాహ్ తాలా వద్ద ఉన్నది అతని ప్రవక్త కొరకు లాభదాయకమైనదే అనే విషయం నాకు కూడ తెలుసు. కాని నేను మాత్రం ఇక దైవవాణి అవతరణ నిలిచిపోయింది కదా! అని ఏడుస్తున్నాను అని తెలిపారు. హ్రజత్ అనస్ రజ ఇలా తెలిపారు. ఉమ్మే అయిమన్ గారు వారి ఇరువురిని ఏడ్పించారు. కావున వారు ఇరువురు కూడ వారితో కలిసి ఏడ్వసాగారు.

(సునన్ ఇబ్నే మాజా, కితాబుల్ జనాయిజ్ హదీస్ సంఖ్య 1635)

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఇలా తెలిపారు ఓ ప్రజలారా! అల్లాహ్ తాలా నన్ను మీ వైపు అవతరింపజేశాడు. మీరు మాత్రం నన్ను నీవు అసత్యవంతుడవు అని అన్నారు. కాని అబూబకర్ సత్యవంతుడు అని అన్నాడు. పైగా వారు తన ప్రాణాలను, ధనమును నాకు సహకరిస్తూ నా పట్ల సానుభూతిని చూపాడు. (సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్ అస్‌హాబున్నబి (స), బాబ్ ఖౌల న్నబియ్యు (స) లౌకుంత ముత్తఖిజన్ ఖలీలన్, హదీస్ 3661)

హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజిఈ అంశంను గూర్చి ఇలా పేర్కొన్నారు. కేవలం " హ్రజత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హు ఒక్కరినే గూర్చియే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. మీలో ప్రతి ఒక్కరు నన్ను తిరస్కరించారు. కాని అబూబకర్ లో మాత్రం నేను ఎన్నడు ఎలాంటి వంకర బుద్ధిని చూడలేదు. (ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 26, పుట 277-278)

హుదేబియ్యా ఒప్పందం సందర్భములో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు మక్కాకు చెందిన ఖురైష్‌ల మధ్యం సంధిని గూర్చి చర్చలు జరుగుతున్నాయి. అబూ జందల్‌ను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అట్టి ఒప్పందపు నిబంధనల ప్రకారం మక్కా వారికి అప్పగించారు. ఆ సమయంలో అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహి అజ్మయీన్‌లు చాలా ఉద్రేకంతోఉన్నారు. ఆ ప్రస్తావనను తెలియజేస్తూ హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి గారు ఇలా పేర్కొన్నారు. " ముసల్మానులు ఆ దృష్యాన్ని చూస్తున్నారు. అందువలన వారిలో మతపరమైన ఉద్రేకం కల్గడం వలన వారి కన్నుల నుండి రక్తం కారుతున్నట్లుగా ఉంది. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు అందరు మౌనంగా ఉండిపోయారు. చివరికి ఉమర్ రజి భరించలేక పోయారు. వారు రజి ఆఁ

హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని, వణుకుతున్న స్థితిలో ఇలా విన్నవించారు. మీరు దేవుని నిజమైన ప్రవక్త కారా? అని అడుగగా అందుకు హుజూర్ (స) అవును తప్పకుండా సత్యప్రవక్తనే అని అన్నారు. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి మనం సత్యంపై మన శత్రువులు అసత్యంపై లేరా? అని అడిగారు. అందుకు హుజూర్ (స) అవును, నీవు చెప్పినదే సత్యం అని అన్నారు. అప్పుడు మరల హజ్రత్ ఉమర్ అలాగైనచో మరి మనం సత్య ధర్మ విషయంలో ఇలాంటి అవమానాన్ని ఎందుకు భరించాలి? అని అడిగారు. హుజూర్ (స) హజ్రత్ ఉమర్ రజి పరిస్థితిని అర్థం చేసుకొని ఎంతో సంక్షిప్తముగా ఇలా అన్నారు. చూడు ఉమర్! నేను దేవుని ప్రవక్తను. దేవుని ఆకాంక్షను తెలిసిన వాడిని. కావున నేను అందుకు భిన్నముగా నడుచుకోలేను. అతడే నాకు సహాయంను అందించును. కాని ఉమర్ రజి ఆందోళన భరితమైన పరిస్థితి ఇంకా రెట్టింపు అవుతూనే ఉన్నది. అందుకే వారు హుజూర్ (స)తో మనం బైతుల్లాహ్ చుట్టు ప్రదక్షణలు చేస్తామని మీరు చెప్పలేదా? అని అడిగారు. అందుకు హుజూర్ (స) అవును, నేను చెప్పాను. కాని ఆ ప్రదక్షణాలను మనం ఈ సంవత్సరమే చేస్తామని చెప్పానా? అని అడిగారు. అప్పుడు ఉమర్ రజి లేదు, అలా చెప్పలేదు అని సమాధానం ఇచ్చారు. అందుకు హుజూర్ (స) అలాగైనచో నీవు వేచి చూడుము. ఇన్షా అల్లాహ్ మీరు తప్పకుండా మక్కాలోకి ప్రవేశిస్తారు, కాబ చుట్టూ ప్రదక్షణలు కూడ చేస్తారు అని తెలిపారు. కాని వారిలో ఉన్నటు వంటి ఆవేశం వలన హజ్రత్ ఉమర్ రజికు సంతృప్తి కల్గలేదు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్లఉన్న అభిమాన ప్రభావం వలన వారు అక్కడి నుండి వేరుగా వెళ్ళి హజ్రత్ అబూబకర్ రజి వద్దకు చేరుకున్నారు. వారితో కూడ పై విధముగా వాదించారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు తెల్పిన విధముగానే సమాధానాలను ఇచ్చారు. దానికి తోడుగా హజ్రత్ అబూబకర్ రజి హితోపదేశం రూపంలో ఇలా అన్నారు. చూడండి ఉమర్! నిన్ను నీవు అదుపు చేసుకో. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి హస్తంపై నీవు పెట్టిన చేతిని వదులు కూకుండ చూసుకోండి. ఎందుకనగా దేవుని ప్రమాణం! మనం ఎవరి చేతిలోనైతే మన చేతిని పెట్టినామో నిశ్చయముగా అట్టి వ్యక్తి మొత్తానికి చాలా మంచివాడు.

హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. అప్పుడు నేను భావోద్వేగానికి గురై ఇన్ని మాటలైతే అన్నాను. కాని తరువాత చాలా సిగ్గు అనిపించింది. అందుకే ఆ బలహీన స్థితి యొక్క ప్రాభావాలను కడుక్కోవడానికి ప్రాయచ్ఛిత్త రూపంలో అనేక నవాఫిల్ సత్కార్యములు ఆచరించాను. అనగా దానధర్మాలు చేశాను. ఉపవాసాలను ఉన్నాను. చాలా సంఖ్యలో నవాఫిల్ నమాజ్ చదివాను. ఎంతో మంది బానిసలకు స్వతంత్రాన్ని కల్పించారు. ఫలితముగా తనకు పడిన మచ్చ తుడిచిపోవాలని చూశారు." (సీరత్ ఖాతమున్నబియ్యాన్ (స) పుట 767–768).

ఈ సంఘటనను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరొక చోట ఇలా తెలిపారు: " ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు రిజ్వానుల్లాహ్ అజ్మయీన్‌లను ఉద్దేశించి ఇలా అన్నారు. నేను మీకు చాలా ఆదేశాలను చేశాను. కాని నేనులా సమయంలో మీలోని స్వచ్ఛమైన వ్యక్తిత్వం గల వ్యక్తులలో కూడ ప్రశ్నించే విధానమును చూశాను. కాని హజ్రత్ అబూబకర్ రజిలో మాత్రం ఈ స్ఫూర్తి లేకుండెను.

ఈ క్రమంలోనే హుదేబియా సందర్భములో హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హు వంటి గొప్ప మహోన్నతుడు కూడ ఆందోళనకు గురైనారు. వారు ఆ ఆందోళన స్థితిలోనే హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు సన్నిధికి చేరుకొని తమ అనుమానాలను ఇలా నివృత్తి చేసుకున్నారు. మనం ఉమ్రా చేయుదుమని అల్లాహ్ వాగ్దానం చేయలేదా?. అందుకు వారు రజి అవును అల్లాహ్ తాలా వాగ్దానం చేశాడు అని అన్నారు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి మనకు సహాయ సహకారాలను అందిస్తానని అల్లాహ్ తాలా వాగ్దానం చేయలేదా? అని అడుగగా, అందుకు హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు అవును అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి అలాగైనచో మనం ఉమ్రా చేశామా? అని అడిగారు.

హజ్రత్ అబూబకర్ రజిఇలా అన్నారు. ఓ ఉమర్! మనం ఈ సంవత్సరమే ఉమ్రా చేస్తామని అల్లాహ్ తాలా ఎప్పుడు చెప్పాడు? అని అడిగారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి మనకు దేవుని సహాయ సహకారములు అందినాయా? అని అడిగారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి మనకు విజయం చేకూరును, సహాయ సహకారాలు అందును అనే వాక్యానికి సరైన అర్థాన్ని అల్లాహ్ మరియు అతని ప్రవక్తయే ఎరుగును అని సమాధానం ఇచ్చారు. అయినా కూడ హజ్రత్ ఉమర్ రజి అట్టి సమాధానంతో సంతృప్తి చెందలేదు. వారు ఆందోళనతోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకోని ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ (స)! మనం ప్రదక్షణలు చేస్తూ మక్కాలోకి ప్రవేశిస్తామని అల్లాహ్ తాలా మనతో వాగ్దానం చేయలేదా?. హుజూర్ (స) అవును అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత వారు రజి ఇలాప్రశ్నించారు. మనం దేవుని సమాజానికి చెందిన వారముకాదా?, మనకు విజయంను సహాయ సహకారాలను అందిస్తామని దేవుడు వాగ్దానం చేయలేదా?. అందుకు హుజూర్ (స) అవును అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి ఓ రసూలుల్లాహ్ (స) అలాగైనచో మనం ఉమ్రా చేశామా?. అందుకు హుజూర్ (స) మనం ఈ సంవత్సరమే ఉమ్రా చేస్తామని అల్లాహ్ తాలా ఎప్పుడు చెప్పాడు?, ఈ సంవత్సరమే ఉమ్రా చేస్తామని నేను భావించాను. దేవుడు ఇంకా ఎలాంటి సమయాన్ని కేటాయించ లేదు అని నచ్చజెప్పారు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి అలాగైనచో మరి దైవ సహాయం అందుతుంది అనే వాక్యానికి అర్థమేమిటి? అని అడిగారు. అప్పుడు హుజూర్ (స) ఇలా అన్నారు, దేవుని సహాయ సహకారాలు తప్పకుండా లభిస్తాయి. అతడు చేసిన వాగ్దానాలు కూడ తప్పకుండా పూర్తి అవుతుంటాయి అని తెలిపారు. మొత్తానికి హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇచ్చినటు వంటి సమాధానాలనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇచ్చారు. "

(ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 20, పుట 382)

రెండు కథనాలలో ఉన్న చిన్నపాటి వ్యత్యాసం ఏమిటనగా ఒక కథనములో హజ్రత్ ఉమర్ రజి ముందుగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సన్నిధికి చేరుకున్న తరువాత హజ్రత్ అబూబకర్ రజి వద్దకు వెళ్ళినట్లు గలదు. కాని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి తెల్పిన కథనములో వారు రజి ముందుగా హజ్రత్ అబూబకర్ రజి వద్దకు వెళ్ళిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నట్లు గలదు.

హజ్రత్ అబూబకర్ రజి ఇలా ఉల్లేఖించారు. ఇద్దరు వ్యక్తులు పరస్పరం దూషించుకున్నారు. వారిలో ఒక వ్యక్తి ముసల్మానుడు, మరొక వ్యక్తి యూదుడు. ముసల్మానుడు ఇలా అన్నాడు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సకల లోకాలపై ఆధిపత్యంను కల్పించినటు వంటి దైవ ప్రమాణం! అని పలికాడు. అందుకు ఆ యూదుడు మూసాకు సకల లోకాలపై ఆధిపత్యంను అనుగ్రహించిన దైవ ప్రమాణం! అని పలికాడు. అప్పుడు ఆ ముసల్మానుడు తన చేతిని ఎత్తి ఆ యూదుడి చెంప పగల గొట్టాడు. ఆ యూదుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ముసల్మానుడి మరియు అతని మధ్యలో జరిగిన వ్యవహారం మొత్తాన్ని వివరించాడు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ముసల్మానుడిని పిలిపించారు. ఆపై హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ముసల్మానుడిని జరిగిన దంతయు అడిగి తెలుసుకున్నారు. ఆ ముసల్మానుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వివరముగా తెలిపాడు. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మూసాపై నాకు ఎలాంటి ప్రాధాన్యతను ఇవ్వకండి అని అన్నారు. (సహి బుఖారి, కితాబుల్ ఖుసూమాత్, బాబ్ మా యజ్‌కురు ఫీల్ అష్‌ఖాస్ వల్ ఖుసూమతు బైయినల్ ముస్లిమి వల్ యహూద్, హదీస్ సంఖ్య 2411) ఈ హదీస్‌ను వివరిస్తూ యూదుడి చెప్ప పగలగొట్టిన ఆ ముసల్మానుడు హజ్రత్ అబూబకర్ రజి అని పేర్కొన్నారు. (ఉమ్దతుల్ ఖారి, భాగం 12, పుట 351, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహెరూత్ 2001) ఇది బుఖారికి చెందిన కథనము.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హుఈ ఘటనను వివరిస్తూ ఒకచోట ఇలా వ్రాసారు: " హుజూర్ (స) అన్య మతస్థుల మనోభావాలకు కూడ చాలా ప్రాధాన్యతను ఇచ్చేవారు. ఒకసారి హజ్రత్ అబూబకర్ రజి ముందు ఒక యూదుడు నేను మూసా (అ)పై ప్రమాణం చేస్తున్నాను. దేవుడు వారికి ప్రవక్తలందరిపై ప్రాధాన్యతను కల్పించాడు అని పలికాడు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి అతని చెంపను పగల గొట్టారు. ఈ ఘటనను గూర్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియగా హుజూర్ (స) హజ్రత్ అబూబకర్ రజి వంటి మహోన్నతున్ని కూడ హెచ్చరించారు. " మందలించారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా తెల్పుచున్నారు. " ఆలోచించి చూడండి. ముసల్మానుల ప్రభుత్వం. ఒక యూదుడు హజ్రత్ మూసా (అ)కు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ప్రాధాన్యతను కల్పిస్తాడు. హజ్రత్ అబూబకర్ రజి వంటి శాంత స్వభావునికి కూడ కోపం వచ్చునట్లుగా మాట్లాడుతాడు. ఆ కోపం వలన వారు ఆ యూదుని చెంప పగల గొడుతారు. అయినా కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజిను నీవు అలా ఎందుకు చేశావు? అతనికి ఇష్టం వచ్చినట్లుగా విశ్వసించే హక్కు అతనికి ఉన్నది కదా? అని మందలిస్తారు. " (తఫ్సీరే కబీర్, సంపుటి 6, పుట 531) ఒకవేళ అతని విశ్వాసం ఇదే అయినచో అతడు వ్యక్తపర్చుకోవచ్చును.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల హజ్రత్ అబూబకర్ రజికు ఉన్నటువంటి ప్రేమాభిమానాలను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారు ఇలా తెల్పినారు: " హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అభిమానంతో వ్యవహరించేవారు. హుజూర్ (స) మదీనాలో ప్రవేశించుటకు మక్కా నుండి బయలు దేరినప్పుడు కూడ వారు రజి అభిమానంతోనే నిండియున్నారు. హుజూర్ (స) చివరి క్షణాలు సమీపిస్తున్న తరుణంలో కూడ వారు రజి అభిమానంతోనే నిండియున్నారు. ఈ క్రమంలోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఇజా జాఅ నస్‌రుల్లాహి వల్ ఫత్‌హు వ రఅయితన్నాస యద్‌ఖులూన ఫీ దీనిల్లాహి అఫ్‌వాజన్ – ఫసబ్బిహ్ బి హంది రబ్బిక వస్తఘ్‌ఫిరుహూ ఇన్నహూ కాన తవ్వాబ అనే అధ్యాయం అవతరించినప్పుడు ఈ సూక్తులలో అంతర్గతముగా హుజూర్ (స) మరణ సమయంను గూర్చి కూడ తెల్పడం

జరిగింది. కావున హుజూర్ (స) ప్రసంగం కొనసాగించారు. ఆ ప్రసంగంలో ఈ అధ్యాయపు అవతరణను గూర్చి తెలిపారు. ఆపై ఇలా అన్నారు. అల్లాహ్ తాలా తన దాసునితో తన సాన్నిహిత్యం మరియు ప్రాపంచిక పరమైన ప్రగతిలో ఒక దానిని ఎంచుకొమ్మని కోరగా, అతడు అల్లాహ్ తాలా యొక్క సాన్నిహిత్యంను ఎంచుకున్నాడు అని తెలిపారు. ఈ అధ్యాయమును విన్న తరువాత అనుచరులందరి ముఖములు సంతోషంతో కళకళలాడుచున్నాయి. అందరు అల్లాహ్ తాలాను కొనియాడ సాగారు. అందరు అల్ హందులిల్లాహ్! ఆ రోజు వస్తుంది అని పలుకసాగారు. కాని ఆ సమయంలో అందరు సంతోషంగా ఉండగా హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హు మాత్రం ఒక్కసారిగా బిళ్ళుమని ఏడ్చారు. వారు రజి తమ దు:ఖాన్ని ఆపుకోలేక పోయారు. ఆ స్థితిలోనే వారు రజి ఓ రసూలుల్లాహ్ (స)! మీ కొరకు మా తల్లిదండ్రులు, మా భార్యపిల్లలు అందరు అర్పించబడుదురు గాకా! మీ కోసం మేము మా సర్వస్వాన్ని అర్పించుటకు సిద్ధముగా ఉన్నాము అని అన్నారు.

ఒక విధముగా చూసినచో మన ఆప్తులలో ఎవరైన అనారోగ్యమునకు గురైనచో మేకను బలి ఇచ్చినట్లుగా హజ్రత్ అబూబకర్ రజి తమ వారినందరిని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు అర్పించుటకు సమర్పించారు.

వారు రజి ఏడుపును చూసి, వారి రజి మాటలను విని కొందరు అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహి అజ్మయీన్‌లు చూడండి! ఈ ముసలోడికి ఏమైంది?. అల్లాహ్ తాలా ఎవరో దాసునికి అతడు కోరుకున్నచో దైవ సాన్నిహిత్యంను లేదా ప్రాపంచిక పరమైన ప్రగతిని ఎంచుకోవచ్చును అని అవకాశంను ఇచ్చినప్పుడు ఆ దాసుడు అల్లాహ్ సాన్నిహిత్యంను ఎంచుకున్నాడు. అందుకు ఇతడు ఎందుకు ఏడుస్తున్నాడు?. పైగా ఈ అధ్యాయంలో ఇస్లాం యొక్క విజయ పరంపరను గూర్చి ప్రస్తావించ బడింది కదా! అని ఆశ్చర్యపోయారు. చివరికి హజ్రత్ ఉమర్ రజి వంటి మహోన్నత అనుచరుడు కూడ ఆశ్చర్యపోయారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల ఆశ్చర్యంను విస్తుపోవడాన్ని గమనించారు. అదే విధముగా హజ్రత్ అబూబకర్ రజి గారి ఆవేదనను చూశారు. కావున వారిని శాంతింప జేయుటకు ఇలా అన్నారు. “అబూబకర్ రజి నాకు ఎంత గొప్ప ఆప్తుడనగా, ఒకవేళ అల్లాహ్ తాలాను కాకుండా మరొకరిని మిత్రుడిగా చేసుకొనుటకు అనుమతి ఉన్నచో నేను అబూబకర్‌నే ఆప్తుడిగా చేసుకునేవాడిని. ” మరల ఇలా అన్నారు: “కాని ఇప్పుడు కూడ ఇతడు నా మిత్రుడు, నా అనుచరుడు. మరల ఇలా అన్నారు. నేటి నుండి మస్జిద్‌కు మమేకమై ఉన్నటు వంటి అందరి ఇళ్ళ కిటికీలను మూసి వేయండని నేను ఆదేశిస్తున్నాను. అబూబకర్ రజి ఇంటి కిటికిని మినహాయింపు గలదు. అలా వారి రజి గారి అభిమానాన్ని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మెచ్చుకున్నారు. ఎందుకనగా వారికి ఉన్న ఈ సంపూర్ణమైన అభిమానమే ఈ విజయ పరంపర సహాయ సహకాల వెనుకాల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మరణ వార్త దాగియున్నదనే విషయాన్ని హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హుకు తెల్పింది. అందుకే వారు రజి తమ మరియు తమ కుటుంబ సభ్యులందరి ప్రాణాలను సమర్పించుకున్నారు. తద్వారా మేమందరం చనిపోయినా పర్వాలేదు కాని హుజూర్ (స) సజీవంగా ఉండాలనే ఆకాంక్షను తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మరణం తరువాత కూడ హజ్రత్ అబూబకర్ రజి తమ అభిమానాన్ని ఉన్నతమైన స్థితిలో ప్రదర్శించారు. మొత్తానికి హజ్రత్ అబూబకర్ రజి సూర్ గుహలో తమ ప్రాణాలు పోతాయని ఆందోళన చెందలేదు. కేవలం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకే ఆందోళన చెందారు. అందుకే అల్లాహ్ తాలా వారికి ప్రత్యేక మైన సంతృప్తిని కల్గింపజేశారు. (ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 16, పుట 814-815. జుమా ప్రసంగం 18 అక్టోబర్ 1935) వారు ఎక్కడ ప్రదర్శించిన కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అభిమానంనే ప్రదర్శించారు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరొక చోట ఈ విధముగా తెలిపారు: “ హదీస్‌లలో ఈ విధముగా గలదు. ఒకసారి హజ్రత్ ఉమర్ రజి మరియు హజ్రత్ అబూబకర్ రజి ఏదో ఒక విషయంపై వాదించుకున్నారు. ఆ వాదనలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. హజ్రత్ ఉమర్ రజి ఆవేశపరులు. అందుకని హజ్రత్ అబూబకర్ రజి అనవసరముగా ఈ వాదనను ఎందుకు పెరుగనివ్వాలి. ఇక్కడి నుండి వెళ్ళిపోయినచో సర్దుకుంటుంది కదా! అని భావించారు. ఆపై హజ్రత్ అబూబకర్ రజి అక్కడి నుండి బయలుదేరుటకు ప్రయత్నించగా హజ్రత్ ఉమర్ రజి ముందుకు వచ్చి హజ్రత్ అబూబకర్ రజి చొక్కాను పట్టుకొని నా ప్రశ్నకు సమాధానం ఇచ్చివెళ్ళుము అని పట్టుబట్టారు. హజ్రత్ అబూబకర్ రజి ఆ చొక్కాను విడిపించే ప్రయత్నం చేస్తుండగా వారి చొక్కా చిరిగిపోయింది. ఆ తరువాత వారు రజి అక్కడి తమ ఇంటికి తిరిగి వెళ్ళిపోయారు. కాని హజ్రత్ అబూబకర్ రజి తనపై ఎక్కడ ఫిర్యాదు చేస్తాడో అనే భయంతో హజ్రత్ ఉమర్ రజికూడ వారి వెనకాలే వెళ్ళారు. అప్పుడు తాను కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదిలో తన వాదనను కూడ చెప్పవచ్చును అని భావించారు. కాని మార్గ మధ్యలో హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ఉమర్ రజికు కనిపించకుండా పోయారు. కావున తనపై ఫిర్యాదు చేయుటకే వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి వెళ్ళి ఉంటారని హజ్రత్ ఉమర్ రజి భావించారు. కావున వారు రజి కూడ నేరుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకున్నారు. అక్కడి వెళ్ళిచూడగా హజ్రత్ అబూబకర్ రజి అక్కడ కనిపించలేదు. కాని మనస్సులో తప్పిదము కల్గింది కావున వారు రజి ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్(స)! నేను హజ్రత్ అబూబకర్ రజితో కఠినముగా వ్యవహరించి చాలా పెద్ద తప్పు చేశాను అని అన్నారు. ఈ వ్యవహారంలో హజ్రత్ అబూబకర్ ది ఎలాంటి తప్పు లేదు. తప్పు అంతయు నాదే అని అన్నారు. హజ్రత్ ఉమర్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని జరిగినది తెల్పుచుండగా ఎవరో ఒకరు హజ్రత్ అబూబకర్ రజి వద్దకు వెళ్ళి హజ్రత్ ఉమర్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదిలో నీపై ఫిర్యాదు చేస్తున్నారు అని చెప్పారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి నేను కూడ వెళ్ళి జరిగినది చెప్పాలి, నా అభిప్రాయాన్ని కూడ తెలియజేయాలి లేనిచో తీర్మానం ఏక పక్షముగా జరుగుతుంది అని మనస్సులో భావించారు. ఈ క్రమంలో హజ్రత్ అబూబకర్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని చూడగా హజ్రత్ ఉమర్ రజి ఇలా విన్నవించు కుంటున్నారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నావల్లే తప్పిదము జరిగింది. నేనే అబూబకర్ రజితో కఠినముగా వ్యవహరించాను. అందుకే వారి చొక్కా చిరిగిపోయింది అని ప్రాదేయపడుచున్నారు. ఈ విషయాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వినగానే హుజూర్ (స) ముఖంలో ఆగ్రహావేశపు ఆనవాళ్ళు కనిపించాయి. హుజూర్ (స) ఇలా అన్నారు. ఓ ప్రజలారా! మీకు ఏమైంది?. ప్రపంచం మొత్తం నన్ను తిరస్కరిస్తున్న సమయంలో, మీరు కూడ నన్ను వ్యతిరేకిస్తున్న సమయంలో అబూబకర్ రజి ఒక్కడే కదా నన్ను విశ్వసించినది. అన్ని విధాలుగా నాకు సహాయంను అందించినది.

ఆపై ఎంతో విచారముగా ఇలా అన్నారు. ఇకనైన మీరు నన్ను గాని అబూబకర్ రజిను గాని వదిలి పెట్టరా?. హుజూర్ (స) పదే పదే ఈ పదాలు పలుకుచుండగా హజ్రత్ అబూబకర్ రజి ప్రవేశించారు.

ఆ తరువాత జరిగిన ఘట్టాన్ని గూర్చి వివరిస్తూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజిఇలా తెలిపారు. హజ్రత్ అబూబకర్ రజి ప్రవేశించిన సమయంలో వారు ఎలాంటి విధానాన్ని అనుసరించారు అనే విషయాన్ని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ విధముగా పేర్కొన్నారు. “ ఇది ఒక నిజమైన నేస్తం యొక్క ఆదర్శం. వారు రజి ఓ రసూలుల్లాహ్ (స) ! ఇందులో నా తప్పేమి లేదు. తప్పంత ఉమర్‌దే అని చెప్పకుండా, ఒకవైపు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కోపంతో ఉన్నారని గ్రహించి ఒక నిజమైన నేస్తం యొక్క హక్కు చెల్లిస్తూ నా వలన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు బాధ కల్గకూడదని భావించి రావడంతోనే వారు రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు మోకాళ్ళపై కూర్చున్నారు. ఆపై ఇలా విన్నవించుకున్నారు. “ఓ రసూలుల్లాహ్ (స)! ఈ వ్యవహారంలో ఉమర్‌రజి తప్పిదమేమి లేదు. తప్పంత నాదే. హజ్రత్ అబూబకర్ రజి ఎంత గొప్ప స్వచ్ఛమైన అభిమానియో చూడండి. తాను అభిమానిస్తున్న ఆ మహోన్నతున్నికి బాధ కల్గడాన్ని తట్టుకోలేక పోయారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమర్ రజిను మందలిస్తున్న దృశ్యాన్ని వారు రజి” అనగాఅబూబకర్ రజి “చూసి సంతోషించలేదు. సాధారణముగా ప్రజలలో ఇలాంటి చెడు అలవాటు ఉంటుంది. ఎదుటి వ్యక్తిని తిట్టుచున్నప్పుడు” మందలిస్తున్నప్పుడు “ వారు చాలా బాగా బుద్ధి చెప్పారని సంతోషిస్తుంటారు. కాని ఆ నిజమైన అభిమాని మాత్రం ఏ విధముగా కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎలాంటి బాధ కలుగకూడదని భావించారు. వారు రజి ఇలా అన్నారు. నేనే దోషిగా ఉంటాను. కాని నేను అభిమానిస్తున్న మహోన్నతునికి ఎలాంటి బాధ కలుగకూడదని ఆలోచించారు. అందుకే ఎంతో దీనముగా ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ (స)! ఉమర్ తప్పిదమే లేదు. తప్పంతయు నాదే. ” హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. “ఒకవేళ హజ్రత్ అబూబకర్ రజిరసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మనస్సు బాధ పడకూడదని భావించి వారు పీడుతులైనా కూడ తప్పు చేశానని అంగీకరించారు. తద్వారా హుజూర్ (స) మనస్సు బాధ పడకూడదని ఆలోచించారు. అలాంటప్పుడు ఒక విశ్వాసితన దైవ అభీష్టమును పొందడం కోసం దేవుని సన్నిధికి చేర్చునట్టి సత్కార్యమును ఎందుకు చేయకుండా ఉంటాడు.”

(ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 27, పుట 313-314)

అల్లాహ్ తాలా ప్రీతి కొరకు పనిచేయడం, అతని కోపానికి గురి చేయబడే పనుల నుండి దూరంగా ఉండడమే ఒక విశ్వాసి లక్షణం. ఈ వాక్యాన్ని ఆధారం చేసుకొనియే వారు ఆ ఉదాహరణను చెప్పారు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు మరొక చోట ఇలా తెలిపారు: “ హజ్రత్ ఉమర్ రజి ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి ఒక తౌరాత్ గ్రంథాన్ని తీసుకవచ్చారు. ఆపై ఇలా అన్నారు. ఓ రసూలుల్లాహ్ (స)! ఇది తౌరాత్ గ్రంథము అని అన్నారు. హుజూర్ (స) వారి మాట విని మౌనంగా ఉండిపోయారు. కాని హజ్రత్ ఉమర్ రజి మాత్రం తౌరాత్‌ను తెరిచి చదవడం ప్రారంభించారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ముఖములో అయిష్టతతో కూడిన సూచనలు కనిపించసాగాయి. హజ్రత్ అబూబకర్ రజి ఈ దృశ్యాన్ని గమనించారు. వారు కూడ హజ్రత్ ఉమర్

రజిచర్యను అయిష్టపడ్డారు. ఆపై ఇలా అన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీ చర్యను అయిష్టపడుతున్నారనే విషయాన్ని నీవు గమనించడం లేదా? అని మందలించారు.

వారి మాటలు విన్న తరువాత హజ్రత్ ఉమర్ రజి శ్రద్ధగా చూశారు. వారు రజి కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖమును చూశారు. హుజూర్ (స) ముఖములో అయిష్టతతో కూడిన ఆనవాళ్ళు కనిపించ సాగాయి. అందువలన వారు రజి తప్పును ఒప్పుకున్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను క్షమించమని అడిగారు. " (తఫ్సీరే కబీర్ సంపుటి 6, పుట 253)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ సంఘటననే ఒక సూక్తిని విశ్లేషిస్తూ ఇలా తెలిపారు: ఇస్లామీయ బోధనలకు భిన్నముగా ఉన్నటు వంటి వాక్యమును చదవడం వలన హజ్రత్ ఉమర్ పట్ల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అయిష్టతను చూపారు. అంతేగాని తౌరాత్ చదవడం వలన కాదు. ఒకవేళ ఎవరైన ఆ సూక్తి యొక్క విశ్లేషణను చదవ దలుచుకున్నచో వారు తఫ్సీరే కబీర్ సంపుటి 6, లోని అన్నూర్ అధ్యాయపు 3వ సూక్తిని చదవవచ్చును. అక్కడ పూర్తి వివరముగా లిఖించబడి యున్నది.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు మరల ఇలా తెలిపారు: " అనుచరులు ఏ విధముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించేవారో తెలియజేయుటకు తగిన ఆధారం హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా గారి ఈ ఘటన ద్వారా తెలుస్తుంది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత అరబ్‌కు చెందిన కొన్ని తెగల వారు జకాత్ చెల్లించుటకు నిరాకరించారు. హజ్రత్ అబూబకర్ రజి వారికి వ్యతిరేకముగా యుద్ధానికి తగిన ఏర్పాట్లు చేశారు. ఆ రోజులలో పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయనగా హజ్రత్ ఉమర్ రజి వంటి గొప్ప అనుచరులు కూడ ప్రజలతో సున్నితముగా వ్యవహరించమని సూచించారు. కాని హజ్రత్ అబూబకర్ రజి మాత్రం ఇలా సమాధానం ఇచ్చారు.

అబూఖుహాఫా కుమారుడికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిన ఆదేశాన్ని రద్దు చేయు శక్తిఎక్కడిది?.దేవుని ప్రమాణం! ఒకవేళ ప్రజలు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఒంటెలను కట్టివేసే త్రాడును జకాత్‌గా చెల్లించినచో నేను కూడ ఆ త్రాడును జకాత్‌గా సేకరిస్తాను. ప్రజలు జకాత్ చెల్లించనంత వరకు నేను విశ్రాంతి తీసుకోను. "

ఇది బుఖారికి చెందిన కథనము. హజ్రత్ అబూబకర్ రజి ఇలా తెలిపారు. " ఒకవేళ మీరు నా ఈ కార్యక్రమములో సహకరించనిచో నిశ్చయముగా సహకరించండి. నేను ఒక్కడినే వారితో పోరాడుతాను. రసూలుల్లాహ్ (స)గారి ఏ విధముగా అనుసరించేవారో చూడండి. తీవ్ర క్లిష్టమైన పరిస్థితులలో ఉన్నప్పటికి కూడ, ప్రముఖ మరియు ప్రాచుర్యం పొందిన అనుచరులు యుద్ధానికి భిన్నముగా సలహా ఇచ్చిన తరువాత కూడ వారు రజి మాత్రం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదేశాన్ని ఆచరింపజేయడం కోసం అన్ని రకాల ఆపదలను ఎదుర్కొవడానికి సిద్ధముగా ఉన్నారు. అదే విధముగా ఉసామా సైన్యాన్ని కూడ అడ్డుకొమ్మని కూడ అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహిం అజ్మయీన్‌లు సలహా ఇచ్చారు. కాని హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హు ఇలా తెలిపారు. ఒకవేళ శత్రువులు తమ బలాన్ని ఉపయోగించి మదీనాపై విజయాన్ని సాధించినా, ముసల్మాను మహిళల శవాలను లాక్కుంటూ పోయినా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఏర్పాటు చేసిన సైన్యాన్ని నేను అడ్డుకోలేను అని సమాధానం ఇచ్చారు. " (తఫ్సీరే కబీర్, సంపుటి 8, పుట 108-109)

హజ్రత్ జాబిర్ రజి ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఒకవేళ నా వద్దకు బెహ్‌రైన్ నుండి సంపద వచ్చినచో నేను మీకు ఇంత మొత్తంలో ఇస్తాను, మీకు ఇంత మొత్తంలో ఇస్తాను అని అన్నారు. చేతులను ఆడిస్తూ చూపారు. కాని ఆ సంపద దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత వచ్చింది. బెహ్‌రైన్ నుండి సంపద రాగానే హజ్రత్ అబూబకర్ రజి ప్రకటన చేయమని ఆదేశించారు. ప్రకటన కూడ చేశారు. ఆ వ్యక్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఎవరికైన బాకి ఉన్నచో లేదా ఏదైన వాగ్దానం చేసినచో వారు తమ వద్దకు రండి అని ప్రకటించారు. ఈ కథకుడు కూడ ఇలా అన్నాడు. ఆ ప్రకటనను విన్న తరువాత నేను కూడ అక్కడి వెళ్ళాను. నేను వారితో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాతో ఇలా వాగ్దానం చేశారు అని చెప్పాను. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి మూడు దోసెళ్ళతో నాకు సంపదను ఇచ్చారు. అలీ బిన్ మదీని గారు ఇలా తెలిపారు. సఫియాన్ రెండు చేతులను జోడించి దోసెళ్ళ నిండా తీసుకున్నారు. అలా వారు మూడు సార్లు తీసుకున్నారు. ( సహి బుఖారి, కితాబుల్ ఫర్జ్‌ల్ ఖుమ్స్, బాబ్ వమిన్ అద్దలీల్0 అలాఇన్నల్ ఖమీస్ నవ్వాహిబుల్ ముస్లిమీన్, హదీస్ సంఖ్య 3137, ఉర్దూ అనువాదం , నజారత్ ఇషాఅత్ రబ్వా, సంపుటి 5, పుట 485-486)

హజ్రత్ అబూసయీద్ ఖుద్రీ రజి ఇలా ఉల్లేఖించారు. బెహ్‌రైన్ నుండి సంపద వచ్చిన తరువాత హజ్రత్ అబూబకర్ రజి ఒక ప్రకటన చేయు వ్యక్తితో ఎవరికైన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏదైన వాగ్దానం చేసినచో వారు రండి అని ప్రకటించమని ఆదేశించగా నేను విన్నాను. ఫలితముగా ప్రజలు హజ్రత్ అబూబకర్ రజి వద్దకు చేరుకోగా వారు రజి వారికి ఆ సంపదను ఇచ్చి పంపేవారు. మరల హజ్రత్ అబూ బషీర్ మాజనీ రజి వచ్చారు. వారు ఇలా అన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకసారి నాతో ఓ అబూ బషీర్! మా వద్దకు సంపద వచ్చినప్పుడు నీవుకూడ రమ్ము అని అన్నారు. ఆ విషయం విన్న తరువాత హజ్రత్ అబూబకర్ రజి వారికిరెండు లేదా మూడు దోసెళ్ళతో వారికి నగదును ఇచ్చారు. ఆ నగదును లెక్కించగా 1400ల దిర్హములు గలవు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ , జికర్ మన్ ఖజా దైన రసూలుల్లాహ్ (స) వఅదతు. సంపుటి 2, పుట 243, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

దోసెళ్ళు అనగా రెండు చేతులను కలిపి దాని నిండి ఇవ్వడం.

హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహి అజ్మయీన్‌లతో సంభాషణలు కొనసాగిస్తున్నారు. కొంత సమయం తరువాత వారు రజి తమ సేవకునితో మంచినీటిని తీసుకరమ్మని ఆదేశించారు. ఆ సేవకుడు కొంత సమయం తరువాత మట్టి పాత్రలో నీటిని తీసుకవచ్చాడు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి తమ రెండు చేతులతో ఆ పాత్రను పట్టుకున్నారు. దాహం తీర్చుకోవడం కోసం నోటి వద్ద పెట్టుకొని చూడగా ఆ పాత్ర తేనేతో నిండియున్నది. అందులో మంచినీళ్ళు కూడ ఉన్నాయి. వారు రజి ఆ పాత్రను ప్రక్కకు పెట్టారు గాని అందులోని నీటిని త్రాగలేదు. ఆ తరువాత సేవకుని వైపు చూశారు. ఇదేమిటి? అని అడిగారు. అందుకు సేవకుడు నీటిలో తేనెను కలిపాను అని సమాధానం ఇచ్చాడు. అప్పుడు హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ఆ పాత్రను పరిశీలనగా చూశారు.

కొన్ని క్షణాల తరువాతనే వారి కన్నుల నుండి కన్నీరు కారసాగింది. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ఎక్కిఎక్కి పడి ఏడ్చారు. వారు అలా అలా గట్టిగా ఏడ్వసాగారు. అలా ఏడుస్తూ ఏడుస్తూ వారు స్పృహ కోల్పేయే స్థితికి చేరుకున్నారు.

ప్రజలు వారిని గమనించారు, వారిని ఓదార్చారు. ఓ రసూలుల్లాహ్ ఖలీఫా! మీకు ఏమైంది? అని అడిగారు. మీరు ఇంత గట్టిగా ఎందుకు ఏడుస్తున్నారు?. మా తల్లిదండ్రులు మీ కోసం అంకితమవుదురు గాకా!. మీరు ఎందుకు ఎక్కి ఎక్కి పడి ఏడుస్తున్నారు? అని అడిగారు. కాని హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ఏడ్వడం ఆపలేదు. ఫలితముగా వారిని చూసి చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి అనుచరులు కూడ ఏడ్వసాగారు. వారందరు ఏడ్చి ఏడ్చి ఊరుకున్నారు కాని హజ్రత్ అబూబకర్ రజి మాత్రం ఏడుస్తూనే ఉన్నారు. వారి రజి కన్నీరు మరియు ఏడ్వడం ఆగిన తరువాత ప్రజలు ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఖలీఫా మీరు ఎందుకు ఏడ్చారు?, ఏ విషయం మిమ్ములను ఇంతగా ఏడ్పించింది? అని అడిగారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి తమ చొక్కా అంచుతో కన్నీరును తూడుచు కుంటూ, తమను తాము అదుపు చేసుకుంటూ ఇలా అన్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందుతున్న సమయంలో నేను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రక్కనే ఉన్నాను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ చేతితో దేనినో దూరం చేస్తున్నట్లుగా నేను చూశాను. కాని ఆ వస్తువు నాకు కనిపించలేదు. హుజూర్ (స) బలహీన స్థితిలో దానితో ఇలా అన్నారు. నా నుండి దూరంగా వెళ్ళుము, నా నుండి దూరముగా వెళ్ళుము. నేను అటు ఇటు చూశాను కాని నాకు ఏమి కనిపించలేదు. అప్పుడు నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను మీరు దేనిని దూరం చేస్తున్నారు? నిజానికి మీ వద్ద ఏమి లేదుకాదా? అని నేను అడిగాను. అందుకు హుజూర్ (స) నా వైపు చూస్తు ఇలా అన్నారు. వాస్తవానికి ఇది ప్రపంచం. అది తన విలాసవంతమైన భోగభాగ్యాలతో కూడిన వస్తువులతో నా ముందుకు వస్తుంది. నేను మాత్రం దానిని దూరంగా వెళ్ళుము అని తిరస్కరిస్తున్నాను. ఒక దైవ స్వప్న దృశ్యం వారికి చూపిండం జరిగింది. అందుకు అది నాతో ఒకవేళ మీరు సల్లల్లాహు అలైహి వసల్లం నా నుండి తప్పించుకున్నచో ఏమైంది?. మీరు సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత వచ్చే ప్రజలు నా నుండి ఎట్ట పరిస్థితులలో తప్పించుకోలేరు అని అన్నది. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ఆందోళన చెందుతూ తమ తలను ఊపారు. బాధకర స్వరంతో ఇలా అన్నారు. ప్రజలారా! నాకు కూడ ఈ తేనే కలిపిన నీటి వలన భయం వేసింది. ప్రాపంచికత ఎక్కడ నన్ను చుట్టుకున్నదో అని ఆలోచించాను. అందుకే ఎక్కి ఎక్కి పడి ఏడ్చాను . (హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజిగారి 100 కథలు. పుట 68-70 బైతుల్ ఉలూమ్ లాహోర్)(హులియతుల్ అవ్‌లియా, వ తబ్ఖాతుల్ అస్ఫియా,

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

జికరుస్సహాబతు మినల్ ముహాజిరీన్ అబూబకర్ సిద్దీఖ్ రజి సంపుటి 1, పుట 30-31, మక్తబతుల్ ఈమాన్ వల్ మన్సూర 2007) ఇంతగా అల్లాహ్ యొక్క భయభ్రాంతులు ఉండేవి.

ఇరాక్ విజయాల సందర్భములో ఒక విలువైన వస్త్రము లభించింది. హజ్రత్ ఖాలిద్ రజి సైనికుల సలహా మేరకు ఆ వస్త్రాన్ని హజ్రత్ అబూబకర్ రజికు బహుమతిగా పంపారు. ఇది మీ కోసమే, అందుకే మీ పంపుచున్నాము అని లేఖ కూడ వ్రాసారు. కాని హజ్రత్ అబూబకర్ రజి దానిని తీసుకోవడానికి సుముఖతను చూపలేదు. అంతేగాకా తమ బంధువులకు కూడ దానిని ఇవ్వలేదు. ఆ వస్త్రాన్ని హజ్రత్ ఇమాం హుస్సైన్ రజికు బహుమానంగా ఇచ్చారు. (సయ్యదినా సిద్దీఖే అక్బర్ రజి గారి దినచర్యలు. పుట 107, మక్తబతుల్ హరమైన్ లాహోర్ హిజ్రి 1437)

మిగిలిన అంశాలను ఇన్షా అల్లాహ్ తాలా తరువాత ప్రస్తావించెదను. ప్రస్తుతం ఇద్దరు  మృతులను గూర్చిన ప్రస్తావన చేయుదును. ఆ తరువాత వారి పరోక్ష జనాజ నమాజ్‌ను చదువించెదను. ఇన్షా అల్లాహ్.

మొదటి ప్రస్తావన గౌ॥ సమీఉల్లాహ్ సియాల్ గారిది. వీరు తహ్‌రీకే జదీద్‌లో వకీలు జ్జిరాత్ (వ్యవసాయ శాఖ పర్యవేక్షకులుగా) ఉండేవారు. వీరు 89 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వీరు వసియ్యత్ చేశారు. వారి తండ్రి పేరు రహ్మతుల్లాహ్ సియాల్ గారు. సమీఉల్లాహ్ సియాల్ గారి వంశంలో అహ్మదియ్యత్ వారి తండ్రిగారైన రహ్మతుల్లాహ్ సియాల్ గారి ద్వారా వచ్చింది. వారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి కాలంలో అనగా 1938లో బైఅత్ చేశారు. ఆ సమయంలో సమీఉల్లాహ్ సియాల్ గారు 4 సంవత్సరాల వయస్సులో ఉన్నారు. బైఅత్ విషయం వీరి తల్లిగారికి తెలియగా వారు వీరి తండ్రిగారిని వదిలి వీరిని వెంట తీసుకొని వెళ్ళిపోయింది. హజ్రత్ ఖలీఫతుల్‌మసీహుస్సాని రజికు ఈ విషయం తెలియగా హుజూర్ అన్వర్ గారు వీరి తండ్రిగారిని పిలిపించి మీరు వ్యాజ్యము ద్వారా మీ కుమారుడిని తిరిగి తెచ్చుకోండి అని సూచించారు. అలా వీరు వీరి తండ్రిగారి సంరక్షణలోకి వచ్చారు. వీరి తండ్రిగారే వీరిని పెంచి పోషించారు.

సమీఉల్లాహ్ సియాల్ గారి తండ్రి అల్లరుల సమయంలో తూర్పు పంజాబ్‌లో వీరమరణం పొందారు. ఆ తరువాత వీరి అహ్మదీయేతర బంధువులందరు వీరిని తిరిగి వెనుకకు రప్పించుటకు ప్రయత్నించారు. జమాఅత్ నుండి దూరం చేయుటకు ప్రయత్నించారు. కాని వీరు మాత్రం అహ్మదియ్యత్‌ను వీడలేదు. వీరు 1949లో తాలీముల్ ఇస్లాం హైస్కూల్ నుండి మెట్రిక్ ఉత్తీర్ణులైనారు. 1954లో తాలీముల్ ఇస్లాం కాలేజ్ నుండి బి.ఏ ఉత్తీర్ణులైనారు. 1956లో గవర్నమెంట్ కాలేజ్ లాహోర్ నుండి ఎం.ఏ ఉత్తీర్ణులైనారు. వీరికి ఇద్దరు కుమారులు, ఒకరు కెనడాలో డాక్టర్, మరొకరు ఇఫ్తిఖారుల్లాహ్ సియాల్ గారు తహ్‌రీకే జదీద్ రబ్వాలో జీవిత సమర్పితులుగా కొనసాగుతున్నారు. 1949లో సియాల్ గారు జీవితాన్ని అంకితం చేశారు. ఇతర జీవిత సమర్పితులతో కలిసి వీరిని కూడ పరీక్షించారు. ఇంటర్వ్యూ చేశారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు స్వయముగా పరీక్ష పత్రాలను తయారు చేశారు. ఆ తరువాత హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి సూచనల మేరకు పై చదువులు చదవడానికి తాలీముల్ ఇస్లాం కాలేజ్ లాహోర్‌లో ప్రవేశాన్ని పొందారు. అక్కడి నుండి వారు ముందుగా బి.ఎస్.సి ఆ తరువాత ఎం.ఎస్.సి స్టాటస్టిక్‌లో పట్టబద్రులైనారు. 1953లో మొదటిసారిగా కార్యాలయంలో నియామకం జరిగింది. ఆ తరువాత అనేక కార్యాలయాలలో సేవలందించారు. 1960 నుండి 63 వరకు సేరలేవన్‌లో సేవలందించు భాగ్యాన్ని పొందారు. 1983లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ గారు వారిని వకీలు జ్జిరాఅత్ మరియు సనత్ వ తిజారత్‌గా నియమించారు. 88-99 వరకు వకీలుద్దీవాన్‌గా కొనసాగారు. 99 నుండి 2012 వరకు వకీలుజ్జిరాఅత్ మరిఉ సనఅత్ వ తిజారత్‌గా బాధ్యతలను చేపట్టు భాగ్యము లభించింది. 2012 నుండి చివరి క్షణాల వరకు వకీలుజ్జిరాఅత్‌గా కొనసాగారు. వీరు 69 సంవత్సరాల పాటు సేవలందించు భాగ్యాన్ని పొందారు. ఇవియే గాకా వీరు అంజుమన్ మరియు తహ్‌రీకాత్‌కు చెందిన అనేక కమిటీలలో సభ్యులుగా కూడ కొనసాగారు. కొన్ని రిజిష్టర్డ్ కంపనీలకు డైరక్టెర్‌గా కూడ కొనసాగుచున్నారు. అదే విధముగా ఖుద్దాముల్ అహ్మదియ్యలో కూడ ప్రధాన కార్యదర్శిగా మరియు  వివిధ శాఖలలో కూడ చాలా సంవత్సరాల పాటు సేవలందించు భాగ్యాన్ని పొందారు.

వీరి భార్యగారైన అమతుల్ హఫీజ్ సియాల్ గారు  ఇలా తెలిపారు. 64 సంవత్సరాల వైవాహిక జీవితంలో నేను వారిని ఒక మంచి పుణ్యాత్ముడిగా, సానుభూతి పరుడిగా, నమ్మకస్తుడిగా, ప్రేమించే వ్యక్తిగా చూశాను. ప్రతి పనిలో తనకంటే ఇతరులకే ప్రాధాన్యతనిచ్చేవారు. ఖలీఫా గారిఆదేశాలకు అన్ని అంశాలపై ప్రాధాన్యత నిచ్చేవారు. మరల ఇలా తెలిపారు. నా వివాహం జరిగిన కొత్తలోనే వారు నాతో ఇలా అన్నారు. నేను ఒక జీవిత సమర్పితుడిని. కావున జీవిత సమర్పితుడి భార్య కూడ జీవిత సమర్పితురాలే అవుతుంది. మరల ఇలా తెలిపారు. పేదలకు సహాయం చేసేవారు. ఆతిథ్యం ఇచ్చేవారు. మన ఇంట్లో కూడ ఆతిథ్య మర్యాదలు అధికముగా చేసేవారు.

వారి కుమారుడు ఇఫ్తిఖారుల్లాహ్ సియాల్ గారు ఇలా తెలిపారు. బాల్యం నుండే వారిలో జమాఅత్ పట్ల విధేయత, ప్రేమాభిమానాలు చాలా అధికముగా ఉండేవి. 1947లో జరిగిన అల్లరులలో వీరి తండ్రి గారు అమరులైనారు. అలా వారు ఒంటరిగా మిగిలిపోయారు. ముందుగా తెల్పినట్లుగా వారి బంధువులలో కేవలం వారి తండ్రిగారు ఒక్కరే అహ్మదీయులు. తల్లి విడిచిపెట్టి వెళ్ళిపోయింది. బంధువులు నీవు అహ్మదియ్యత్‌ను వదిలి పెట్టుము, మేము నీ చదువుకు అయ్యే ఖర్చులన్నింటిని భరిస్తాము అని ఒత్తిడి చేశారు. కాని వారికి అహ్మదియ్యత్ పట్ల గల అభిమానం మరియు అహ్మదియ్యత్ పై ఉన్న నిజమైన విశ్వాసం వలన వారు ఒకవేళ నేను ఆకలితో మరణించినా కూడ పర్వాలేదు కాని అహ్మదియ్యత్‌ను మాత్రం వీడను అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత ఎల్లప్పుడు ఆ విశ్వాసంపైనే కొనసాగారు. వారి వారసులలో కూడ ఈ జీవిత సమర్పిత పరంపర కొనసాగాలనే ఆకాంక్ష వారికి ఎక్కువగా ఉండేది. మరల వారు ఇలా తెలిపారు. ఈ క్రమంలో నేను జీవితాన్ని అంకితం చేసినప్పుడు వారు చాలా సంతోషించారు. లండన్‌కు వచ్చిన ప్పుడు స్వయముగా వారే హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మకు ఈ విషయాన్ని తెలిపారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ గారు  చాలా సంతోషించారు. నిజమైన జీవిత అంకితం ఏమిటనగా తమ వారసులు కూడ ఆ పరంపరను ముందుకు తీసుకపోవడం.  ధార్మికపరమైన మరియు ప్రాపంచిక పరమైన ఎన్నో సమస్యలు వచ్చాయి కాని అన్నింటికి వారు దేవుని ముందు మోకరిల్లేవారు. ఆయా సమస్యలు దూరం కావడం కోసం చాలా దుఆలు చేసేవారు.

మరల వారి మరొక కుమారుడు ఇలా వ్రాసారు: వారు జీవితంలో ఒక్కరోజు కూడ తహజ్జుద్ నమాజ్ వదిలి వేయడాన్ని నేను చూడలేదు. పేదవారికి సాధ్యమైనంత వరకు సహాయం చేసేవారు. మరల ఇలా అన్నారు. వారు మృతి చెందిన తరువాత చాలా మంది వచ్చి నన్ను కలిసి ప్రత్యేకముగా ఈ విషయాలను తెలిపారు. మాకు ఏ అవసరం వచ్చిన నగదుకోసం మేము వెంటనే సియాల్ గారి వద్దకు వచ్చినచో వారు ఎల్లప్పుడు మాకు సహాయాన్ని అందించేవారు. కొన్ని సందర్భాలలో  ఇంటి సమస్యలు ఉన్నాకూడ అదే సమయంలో జమాఅత్ పని ఉన్నచో వారు ముందుగా జమాఅత్ పనికోసం వెళ్ళేవారు. ఇంటి సమస్యలను అల్లాహ్‌పై వదిలి వేసేవారు. మరల వారి కుమారుడు ఇలా తెలిపారు: ఎల్లప్పుడు నాకు జమాఅత్ పట్ల అభిమానంతో, విధేయతతో ఉండాలని సూచించేవారు. ఖలీఫా గారి నోటి నుండి వెలువడిన ప్రతి వాక్కుపై వందశాతం నమ్మకాన్ని కల్గియుండేవారు. ఈ క్రమంలోనే వారు ఇలా తెలిపారు. ప్రారంభ కాలంలో వారు జీవితాన్ని అంకితం చేయడానికి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి సన్నిధికి చేరుకున్నారు. ఆ సమయంలో చర్చిల్ గారు 80 సంవత్సరాల వయస్సులో మరల ప్రధానిగా ఎన్నికైయ్యారు. ఆ సందర్భాన్ని ఉద్దేశించి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి వారితో ఈ చర్చిల్ 80 సంవత్సరాల వయస్సులో మరల ప్రధాని అయినప్పుడు మరి మీరు ఎందుకు ఆ వయస్సు వరకు జమాఅత్‌కు సేవచేయడం లేదు అని అన్నారు. ఆ హితబోధను ఆధారం చేసుకొని ఇలా అన్నారు. నేను అప్పుడే నిర్ణయించుకున్నాను. మా బృందంలో ఎంతమంది జీవిత సమర్పితులైతే ఉన్నారో మాకు తక్కువలో తక్కువగా 80 సంవత్సరాల వయస్సు ఉంటుంది కదా!. కావున అల్లాహ్ తాలా మాకు 80 సంవత్సరాల వయస్సు వరకు సేవచేయు భాగ్యాన్ని కల్పించుగాకా! అని దుఆ చేశాము. కావున చౌద్రీ హమీదుల్లాహ్  గారు, ముస్లేహ్‌ద్దీన్ గారు కూడ వీరి తోటి వారే కావున వీరందరు కూడ 80 సంవత్సరాలకు పైబడియే సేవలందించారు.

వారి కోడలు ఇలా తెలిపారు. నా బాల్యంలోనే నా తండ్రిగా మృతి చెందారు. మామ గారి రూపంలో నాకు తండ్రి ప్రేమ దొరికింది. 22 సంవత్సరాల నా వివాహ జీవితంలో ఎల్లప్పుడు వారి నుండి నాకు తండ్రి ప్రేమానురాగాలే లభించాయి. అహ్మదియ్యత్‌కు నిజమైన వీరాభిమాని, ఖిలాఫత్ పట్ల పూర్తి అభిమానంను కల్గిన వారు. పేదల పెన్నిది. ఆతిథ్య మర్యాదలు చేయువారు, నిష్కల్మషమైన వ్యక్తిత్వం

| **అహాదీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **“ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు.”** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

| **అహాదీస్ బోధనలు** | **“ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు  అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను.” అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

గలవారు. కూర్చున్నప్పుడు, నిలబడినప్పుడు అల్లాహ్ తాలాను స్మరించేవారు. చిన్న చిన్న విషయాలకే కృతజ్ఞతలు తెల్పేవారు. మా పిల్లల శిక్షణలో కూడ వారు చాలా కీలక పాత్రను పోషించారు. వారికి ఖుర్ఆన్ కరీం అనువాదంను నేర్పించారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి పుస్తకాలను చదువే ఆసక్తిని వారిలో కల్పించారు. ఆ తరువాత పరీక్షించేవారు. మరల ఇలా తెలిపారు. పిల్లలు ఎప్పుడు వారి తాతా గారి వద్ద కూర్చున్న కూడ ఎల్లప్పుడు జమాఅత్ చరిత్ర మరియు ఖలీఫాలు కురిపించిన ప్రేమానురాగాల సంఘటనలను గూర్చి వివరించేవారు. చిన్న చిన్న పిల్లలు కూడ వారి వద్దకు వచ్చినచో వారికి ఆతిథ్యం ఇవ్వకుండా పంపించేవారు కాదు.

బాసిల్ గారు నాయబ్ వకీలుజ్జిరాత్ ఇలా వ్రాసారు: సమీఉల్లాహ్ సియాల్ గారు చాలా సానుభూతిని చూపేవారు. ఖిలాఫత్ పట్ల అమితమైన ప్రేమాభిమానాలను కల్గియుండేవారు. కార్యాలయంలో ఇతర సేవకులకు ఆర్థిక పరమైన సహాయం చేసేవారు. ఎల్లప్పుడు ఖలీఫా గారితో సంప్రదింపులు జరుపుతూ ఉండాలని సూచించేవారు. జమాఅత్ యొక్క ఒక్కొక్క పైసాను కాపాడుటకు ప్రయత్నించాలని పదే పదే చెప్పేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు: "పైసలు ఎక్కడి నుండి వస్తాయి? అనే చింతన లేదు. కాని పైసలను కాపాడేవారు ఎక్కడి నుండి వస్తారు? వారు ఎలా దొరుకుతారు? అనే చింతన మాత్రమే ఉంది. "

(అల్ వసియ్యత్, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 319)

మరల ఇలా తెలిపారు. ఎప్పుడైన ఏ జీవిత సమర్పితుడైన లేదా మరో సేవకుడైన లేదా సాధారణ అహ్మదియ్యుయుడైన వారిని కలవడానికి వచ్చినచో వారితో ఇలా అనేవారు. జమాఅత్ సేవ చేయడంలోనే చాలా శుభములున్నాయి. కావున ఎవరైతే జమాఅత్ సేవ చేస్తారో అల్లాహ్ తాలా వారికి అమితముగా అనుగ్రహిస్తాడు. అల్లాహ్ తాలాయే స్వయముగా వారి అవసరాలను తీర్చుతాడు అని కూడ తెలిపేవారు. అందుకు స్వయముగా వారు తమ ఉదాహరణను ఇచ్చేవారు. అల్లాహ్ తాలా నాకు అమితముగా అనుగ్రహించాడు. ఇది కేవలం జీవిత సమర్పితుల శుభములు అని అనేవారు.

నస్రీన్ హయ్యా గారు ఇలా తెలిపారు. వారు మా కుటుంబానికి చెందిన ప్రముఖ వ్యక్తులలో ఒకరు. మా తల్లిదండ్రులు ఎల్లప్పుడు వారిని చాలా గౌరవించేవారు. వారికి కుమార్తేలు లేరు. నేను 7 నుండి 8 సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు వారు మరియు మేనత్త నన్ను దత్తత తీసుకున్నారు. ఆ తరువాత నా వివాహం వరకు నేను వారి వద్దనే పెరిగాను. వారు ఇరువురు నన్ను తమ కన్న కూతురు వలే చూసుకున్నారు. బాల్యం నుండే వారు నా అవసరాలన్నింటిని తీర్చినారు. చాలా ఉన్నతమైన విద్యాభ్యాసం చేయించారు. నా వివాహం ఒక మురబ్బిగారితో జరిపించారు.

మహ్మూద్ తాహిర్ గారు సెక్రటరీ ఫజలే ఉమర్ ఫౌండేషన్ ఇలా వ్రాసారు: వారు ఒక సందర్భములో నాతో ఇలా అన్నారు. నేను బి.ఏ చదివిన తరువాత నా మొదటి నియామకం జరిగింది. కాని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి సలహా మేరకు నన్ను మరల ఏం.ఏ చదివించడం కోసం పంపించారు. ఆ సమయంలో కార్యాలయానికి చెందిన ఒక సేవకుడు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజితో మీరు వారిని ఎం.ఏ చదివించుటకు పంపిస్తున్నారు. వారు పారిపోవచ్చును, ప్రాపంచిక ఉధ్యోగాన్ని చూసుకోవచ్చును అని ఆందోళనను వ్యక్తం చేశారు. అందుకు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి వారితో సియాల్ మోసం చేయడు అని అన్నారు.

ఇమ్రాన్ బాబర్ గారు జీవిత సమర్పికులు, తహ్రీకే జదీద్ ఆస్తుల పర్యవేక్షకులుగా కొనసాగుచున్నారు. వారు ఇలా తెలిపారు. నేను 15 సంవత్సరాల పాటు వారితో పని చేశాను. చాలా బలమైన సంకల్పం గలవారు. జమాఅత్ పనుల విషయంలో ప్రభుత్వ అధికారులను కలవడానికి లేదా వారితో మాట్లాడడానికి ఎన్నడు భయపడేవారు కాదు. వారితో రైలులో ప్రయాణించే అవకాశం కూడ లభించింది. వారు రైలులో కూడ ప్రచారం కొనసాగించేవారు. చుట్టు ప్రక్కల ఉన్నవారు వినాలనే ఉద్దేశంతో వారు గట్టిగట్టిగా మాట్లాడేవారు.

వకీలుల్ మాల్ అవ్వల్ గారైన లుఖ్మాన్ గారు ఇలా వ్రాసారు:. ఖిలాఫత్ పిలుపుపై ముందే లబ్బేక్ పలికేవారు. ఇతరులకు కూడ శ్రద్ధను కల్పించేవారు. తహ్రీకే జదీద్ ప్రకటన పూర్తి కాగానే వెంటనే తమ చందాను చెల్లించేవారు, తమ వాగ్దానాన్ని వ్రాయించేవారు.

తహ్రీకే జదీద్ సేవకులు షేక్ హారిస్ గారు ఇలా వ్రాసారు: నేను జీవితాన్ని అంకితం చేయగా వారు నాకు అన్ని సందర్భాలలో సూచనలు, సలహాలు ఇచ్చారు. చాలా ప్రేమగా, ఆప్యాయతతో వ్యవహరించేవారు. భయం తెలియని వారు, ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడే జీవిత సమర్పితులు. జమాఅత్ సంపదను కాపాడే ప్రయత్నం చేసేవారు. మరల ఈ హారిస్ గారే ఇలా వ్రాసారు: 2015లో ఇంజనీర్ జావేద్ గారు, పాకిస్తాన్ ఇంజనీరింగ్ కౌన్సిల్ చైర్మన్ గారు ఇస్లామాబాద్ నుండి రబ్వా పర్యటనకు వచ్చారు. వారిని ప్రముఖులందరితో కలిపిన తరువాత సియాల్ గారితో కూడ కలిపారు. ఆ తక్కువ సమయంలో కూడవారు ప్రచార హస్తాన్ని చేజార్చలేదు. వారికి చాలా గొప్పగా అహ్మదియ్యత్‌ను గూర్చి ప్రచారం చేశారు. అల్లాహ్ తాలా మృతున్ని కరుణించుగాకా!, అనుగ్రహించుగాకా!, వారి జీవిత సమర్పితుడైన కుమారుడికి కూడ తన జీవిత అంకిత భావాన్ని చెల్లించు భాగ్యాన్ని కల్పించుగాకా!. ఖిలాఫత్ మరియు జమాఅత్‌తో వారిని మరియు వారి సంతానాన్ని జోడించుగాకా!. వారి కుటుంబ సభ్యులకు సహనాన్ని మనశ్శాంతిని కల్గించుగాకా!. ఆమీన్.

తదుపరి ప్రస్తావన గౌ॥ సిద్ధీఖా భేగం గారిది. వీరు క్రీ॥శే॥ అలి అహ్మద్ ముఅల్లిమ్ వఖ్ఫేజదీద్ గారి శ్రీమతి. కొన్ని రోజుల క్రితం 85 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అబ్దుల్ హాది తారీఖ్ గారు వీరి కుమారుడు. మరియు మురబ్బి సిల్‌సిలాగా ఘానా జామిఅ అహ్మదియ్యలో ఉపాధ్యాయుడిగా కొనసాగుచున్నారు. ఖాదియాన్‌కు సమీపంలోని పేరోచచి గ్రామంలో మృతురాలు జన్మించారు. మృతురాలి తండ్రి అబ్దుర్రహ్మాన్ గారు యుక్త వయస్సులోనే అనగా 1944లో మృతి చెందారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారు ఆ వితంతువు నవాబ్ బీబీ గారిని మరియు వారి పిల్లలను పెంచి పోషించే బాధ్యతను తీసుకున్నారు. వారిని ఖాదియాన్‌కు పిలిపించారు. హజ్రత్ నవాబ్ అమ్తుల్ హఫీజ్ భేగం రజియల్లాహ్ తాలా అన్హా గారు వారికి తమ ఇంట్లో చోటునిచ్చారు. మురబ్బి గారు ఇలా వ్రాసారు. మా అమ్మమ్మ హజ్రత్ నవాబ్ అమ్తుల్ హఫీజ్ భేగం రజి గారికి సేవ చేయు భాగ్యాము పొందారు. అలా భారతదేశ విభజన తరువాత హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారుతమ పిల్లలతో పాటు మా అమ్మమ్మను కూడ సింధ్‌లోని నాసిరాబాద్ ఫారానికి పంపించారు. అక్కడే వీరు పెరిగి పెద్దవారైనారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైన హజ్రత్ మియాఁ అల్లాహ్ దత్తా రజి గారికి కోడలు. ఒక జీవిత సమర్పితుని భార్య. ఒక జీవిత సమర్పితునికి తల్లి. మృతురాలు తమ జీవిత సమర్పితుడైన భర్తతో కలిసి జీవిత అంకింతస్ఫూర్తిని పూర్తి స్థాయిలో నెరవేరుస్తూ జీవితాన్ని జీవించారు. అన్ని రకాల సమస్యలుఎదురైనా కూడ వారు తమ జీవిత సమర్పితుని భర్తకు తోడుగా నిలిచారు. జీవితంలో ఎన్నడు ఎవరి నుండి గాని, ఎలాంటి వాటిని ఆశించలేదు. ఎన్నో ప్రత్యేకతలు కల్గిన వ్యక్తి. వారిలో విధేయత, దైవభీతి, సాధారణ జీవినం, ఆతిథ్య మర్యాద, మృదు స్వభావం, పొందుపు, ఇతరుల తప్పిదాలను కప్పిపుచ్చుడం, సహనం, అసాధారణమైన ఓర్పు వంటి ఎన్నో లక్షణాలు కొట్టినట్లు కనిపించేవి. జీవితంలో ఎన్నడు ఎవరితో ఎలాంటి ఫిర్యాదు చేయలేదు. ఎవరి గురించి చెడుగా మాట్లాడలేదు. ఎవరి గురించి చెడుగా వినలేదు. ఎల్లప్పుడు తమ వారితో, ఇతరులతో కూడ ప్రేమతో, స్వచ్ఛతతో వ్యవహరించేవారు. 5 పూటలు నమాజ్ సల్పడంతో పాటు తహజ్జుద్ కూడ క్రమం తప్పకండా సల్పేవారు. అదే విధముగా క్రమం తప్పకుండా ఖుర్ఆన్ పారాయణం చేసేవారు. చివరి రోజులలో ఆరోగ్యం సహకరించక పోవడం వలన నమాజ్‌లను సరిగా చెల్లించలేదు. అందుకు కూడ వారు ఓ అల్లాహ్! నాకు ఆరోగ్యం సహకరించక పోవడం వలన నేను నమాజ్‌లు సరిగా చదవలేక పోతున్నాను అని దుఆ చేసేవారు.

వారి జ్ఞాపకార్థం ఇద్దరు కుమార్తేలు, ముగ్గురు కుమారులు ఉన్నారు. నేను తెల్పినట్లుగా ఒక కుమారుడు అబ్దుల్ హాది తారీఖ్ గారు ఘానాలో మురబ్బి సిల్‌సిలాగా సేవలందిస్తున్నారు. అక్కడ సేవలందించడం వలన తమ తల్లి గారి జనాజలో పాల్గొనలేక పోయారు.

అల్లాహ్ తాలా వారందరికి సహనాన్ని, ఓర్పును అందించుగాకా!, వారి సత్కార్యములను కొనసాగించే భాగ్యాన్ని కల్పించుగాకా!, మృతురాలిని అనుగ్రహించుగాకా!, కరుణించుగాకా! వారి స్థాయిని అంతస్తులను పెంచుగాకా!.

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్

SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

# జుమా ప్రసంగము

**మన జమాఅత్ వారికి ప్రత్యేకించి నిష్టాపరత చాలా ముఖ్యం. ప్రత్యేకించి వారు ఒక మహోన్నతునితో అనుబంధాన్ని ఏర్పర్చుకున్నారు.... ఆ మహోన్నతుడు అవతారుడిగా వాగ్దానం చేశాడు. ఆ నిష్టాపరత వలన ప్రజలు ఎంతటి ఈర్ష్యా, రాగద్వేషాలకు గురైనా, అన్యారాధనలకు అలవాటు పడినా, ప్రపంచంలో ఎంతగా లీనమైపోయినా వారందరు ఈ విపత్తుల నుండి కాపాడబడుదురు. "**
**(హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) )**

**కావున మనం స్వచ్ఛతతో కూడిన విశ్వాసపు వాగ్దానం చేసినచో, హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ గారే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం అవతరించిన మసీహ్ మౌవూద్ అని మనం ప్రకటిస్తున్నచో మనం మన శక్తి సామర్ధ్యములన్నింటిని ఉపయోగిస్తూ మసీహ్ మరియు మహ్దీల సహాయకులుగా నిలబడాలి. ఇందుకోసం అనుచరులు చూపిన ఆధర్శాన్ని మనం చూపాలి.**

**కావున ఓ ముహమ్మదియ్య మసీహ్ సేవకులారా! ప్రతి విజయపు సంకేతం మనలో ఒక పరివర్తనానికి నాంది పలకాలి. కావున ఈ రోజును కూడ మనం పరివర్తనం చెందు రోజుగా మల్చుకొనుటకు సంకల్పించుకోవాలి.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 30 సెప్టెంబర్ 2022, (30 తబూక్ 1401 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ఈరోజు జాయిన్‌లోని మస్జిద్ ప్రారంభోత్సవం కోసం మీరు ఇక్కడ ఏకమయ్యారు. అల్లాహ్ తాలా జమాఅత్ అహ్మదియ్య అమెరికాకు ఈ మస్జిద్‌ను నిర్మించుకునే భాగ్యాన్ని ప్రసాదించాడు. జమాఅత్ చరిత్రలో ఒక ప్రత్యేక ఘట్టాన్ని సంతరించుకున్న నగరంలో ఈ మస్జిద్‌ను నిర్మించారు. రెండు రోజుల క్రితం ఒక పాత్రికేయుడు ఈ మస్జిద్ ఇక్కడ ఎందుకు ఇంత ప్రత్యేకతను సంతరించుకున్నది? అని నన్ను ఒక ప్రశ్న అడిగాడు. మనకోసం ప్రతి మస్జిద్ ప్రత్యేకమైనదే. అందుకు నేను అతనితో మస్జిద్‌లన్నియు మా కోసం ప్రత్యేకమైనవే.నేను కేవలం ఈ మస్జిద్ కోసమే ఇక్కడి వచ్చానని బహుశా అతడు భావించి ఉంటాడు. అందుకే గతంలో కూడ నేను మస్జిద్ ప్రారంభోత్సవానికి వస్తుండేవాడిని అని అని సమాధానం ఇచ్చాను. మొత్తానికి నేను అతనితో ఇలా అన్నాను. ఈ మస్జిద్‌కు ఒక ప్రత్యేకత ఉన్నది. ఆ ప్రత్యేకత ఏమిటనగా ఈ మస్జిద్ ఇస్లాంను వ్యతిరేకించే ఒక వ్యక్తి ఏర్పాటు చేసిన నగరంలో నిర్మించబడింది. కావున ఎవరికైతే చరిత్రను తెలుసుకోవాలనే ఉత్సాహం ఉందో వారు గత చరిత్రను తెరిచి చూడండి తెలుస్తుంది. ఎందుకనగా ఈ జమాఅత్ వారు గాకుండా మరెవరు కూడ ఈ నగరానికి ఉన్న చరిత్ర తెలియదు, డ్యూయి గురించి ఏ మాత్రం తెలియదు. ఆ చరిత్రను తెల్పడానికి ఒక ప్రదర్శనశాలను జమాఅత్ ఏర్పాటు చేసింది. ఆ ప్రదర్శన ద్వారా గత చరిత్రను గూర్చి అవగాహన కల్గుతుంది. జమాఅత్ దృష్టిలో ఈ నగరానికి ఉన్న ప్రాముఖ్యత కూడ తెలుస్తుంది. కావున ఆసక్తి ఉన్నవారు ఆ ప్రదర్శనను సందర్శించి ప్రయోజనంను పొందవచ్చును. బహుశా ఈ ఆంశంను గూర్చి రేపు ఆ జర్నలిస్ట్ ఒక ఆర్టికల్ కూడ లిఖించవచ్చును. మొత్తానికి నేను తెల్పినట్లుగా ఈ నగరానికి ఉన్న చారిత్రకపరమైన ప్రత్యేకత, ఒక పేరుగాంచిన ప్రకటన కర్త అతడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంకు వ్యతిరేకముగా అసత్యాలను ప్రచారం చేయడం, ఆ తరువాత అతడు అంతం కావడం. ఆ తరువాత ఈ నగరంలో జమాఅత్ స్థాపించబడడం వంటివి ప్రతి అహ్మదీయుడిని అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పుకునే వారినిగా చేయును. అదే విధముగా ముందుగా కౌన్సిల్ మస్జిద్ నిర్మాణానికి వ్యతిరేకముగా ఉప్పటికి, నిర్మాణం చేయకూడదని అడ్డుకున్నప్పటికి ప్రజలు మన పక్షంలో నిలబడి, కౌన్సిల్‌ను ఒప్పించి వారి ద్వారనే మస్జిద్ నిర్మాణంనకు అనుమతిని ఇప్పించారు కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవచనాన్ని అనుసరించి ఈ నగర వాసులకు కూడ మనం కృతజ్ఞతలను తెల్పుకోవాలి.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంగారి ప్రవచనం ఇలా గలదు. "ప్రజలకు కృతజ్ఞతలు తెలుపని వారు అల్లాహ్ కూడ కృతజ్ఞతలు తెలుపని వారగుదురు"

(సునన్ తిర్మిజి, అబూవాబుల్ బర్రువ స్సలాతు, బాబ్ మా జాఅ ఫిల్ షుకర్‌లిమన్ అహ్సన్ ఇలైక, హదీస్ 1954)

కావున ఈ ప్రవచనంను అనుసరించి మనం అల్లాహ్ తాలాకు, మనకు ఈ మస్జిద్‌ను నిర్మించుకొనుటకు అనుగ్రహాన్ని కల్పించిన వైభవోపేతుడైన అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెల్పుకోవలెను. అందువలన అహ్మదీయులమైన మనకు ఇది కేవలం ఒక సంతోషకరమైన రోజుయే గాకుండా ఎంతో కృతజ్ఞతపూర్వకమైన రోజు కూడ. మనకు మస్జిద్‌ను నిర్మించుకునే భాగ్యమును అనుగ్రహించడమే గాకుండా ఈ కాలపు ఇమామ్ మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్య దాసుని యొక్క సత్యనిదర్శనాన్ని చూపించినందుకు కూడ మనం ఈ రోజును అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెల్పు రోజుగా జరుపుకోవాలి.

చరిత్ర పుటలలో మరియు ఈ కాలపు చారిత్రక గ్రంథాలలోని కొన్ని ఆంశాలను గూర్చి నేను ప్రస్తావించుతాను. వాటి ద్వారా ప్రత్యేకత మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి సత్యత మరియు ప్రజలు స్వీకరించిన విషయాలు కూడ తెలుస్తాయి. మనం ఎంతగా అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పుతామో అంతకు తగినట్లుగా అల్లాహ్ తాలా మనలను అనుగ్రహిస్తు ఉంటాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యనిదర్శనాలు కూడ స్పష్టముగా బహిర్గతమవుతుంటాయి.

మనకృతజ్ఞత స్థానమిది. ఆ సంకేతాల సత్యతకు మనం సాక్షులుగా నిలిచి ఉన్నాము. నిస్సంకోచముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అల్లాహ్ తాలా వాగ్దానాలు చేశాడు. జమాఅత్ అభివృద్ధి చెందు అసంఖ్యాక వాగ్దానాలున్నాయి. వారి(అ)కి జమాఅత్ యొక్క అభివృద్ధి దృశ్యాలను కూడ చూపించాడు. చూపించాడు. చూపిస్తున్నాడు. రాబోవు రోజులలో కూడ చూపించును. కాని మనం ఆ అభివృద్ధిని చూసే మరియు అందులో భాగస్వాములము అయ్యే అర్హత మనకు మనం అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పువారమైనప్పుడు, అల్లావ్ తాలా ఆదేశాలను పాటిస్తున్నప్పుడు, అతని హక్కులను చెల్లిస్తున్నప్పుడే లభిస్తుంది.

అసంఖ్యామైన వాగ్దానాలను మనం మన జీవితంలో పూర్తి అవుచుండగా చూశాము. అల్లాహ్ తాలా సమయానికి అనుకూలముగా తన వాగ్దానంను పూర్తి చేయు దృశ్యాలను చూపిస్తాడు. ఇవి వాగ్దానాలు పూర్తిగావించబడు దృశ్యాలు కాకపోయినచో మరేమిటి?. నేటి నుండి 120 సంవత్సరాల ముందు అల్లాహ్ తాలా నుండి శుభవార్తను పొంది అసత్య ప్రకటన చేసిన ఇస్లాం శత్రువు వినాశనంను గూర్చి వారు (అ) భవిష్యవాణి చేశారు. నేడు ఈ నగరంలో ఏ నగరంలోనైతే అతడు ముసల్మానులకు క్రైస్తవం స్వీకరించనిదే ప్రవేశం లేదని ప్రకటన చేశాడో, అల్లాహ్ తాలా ఆ నగరంలోనే జమాఅత్‌కు మస్జిద్‌ను నిర్మించుకోనే భాగ్యాన్ని కల్పించాడు.

నిశ్చయముగా ఇది అల్లాహ్ తాలా యొక్క పనియే. కొన్ని కోటానుకోట్లు

ఉన్నటు వంటి ఒక ధనవంతుడు, ప్రపంచ భోగభాగ్యాలు, పేరు ప్రఖ్యాతలు కల్గిన వ్యక్తిని అల్లాహ్ తాలా అసత్యుడిని చేశాడు. అంతమొందించాడు. ఆపై పంజాబ్‌కు చెందిన ఒక చిన్న గ్రామానికి చెందిన ఒక దైవభక్తుడు ఇస్లాం పునరుద్ధరణ కోసం చేసిన ప్రకటనను ప్రపంచంలోని 220 దేశాలలో మారుమ్రోగునట్లు ఏర్పాట్లు చేశాడు. కాని అంతటితోనే మన పని ముగిసిపోతుందా?. అమెరికాలోని ఒక చిన్న నగరంలో మనం మస్జిద్ నిర్మించడంతో సరిపోతుందా?. అంతటితోనే జమాఅత్ అభివృద్ధి చెందినట్లు భావించవచ్చునా?. కాదు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కొరకు అల్లాహ్ తాలా ప్రపంచం మొత్తాన్ని ప్రచార మైదానంగా మార్చినాడు. మనం చిన్న చిన్న నగరాలను, పెద్ద పెద్ద నగరాలను మరియు దేశాలకు దేశాలను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆధీనంలోకి తీసుకరావలెయును. ఒకవేళ మనం మన సామాగ్రిని చూసినచో ఇది చాలా పెద్ద కార్యక్రమముగా కనిపిస్తుంది. కాని అల్లాహ్ తాలా ఈ పరిస్థితులు ఉన్నా కూడ మనకు మాత్రం ఈ కార్యక్రమమును అప్పగించాడు. ఇది కూడ అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో చేసిన వాగ్దానంలో ఒకటి. కాని వారు (అ) ఇలా తెలిపారు. చేపట్టుచున్న ఈ కార్యక్రమాలన్ని మన సాధారణ ప్రయత్నాల వలనే కార్యరూపం దాల్చుతున్నాయి. నిజానికి వీటికి తోడు దుఆలు చేయవలసిన అవసరం ఉన్నది. దుఆల ద్వారానే ఈ కార్యక్రమాలు పూర్తి గావించబడుతాయి.

కావున మనం ఈ ప్రధానమైన విషయాన్ని అనగా దుఆల వైపు ప్రత్యేక శ్రద్ధ చూపాలనే అంశాన్ని, నమాజ్‌లు చేయడం కోసమే ప్రజలు అచట ఏకమవుతారు అనే లక్ష్యంతోనే మస్జిద్‌ల నిర్మాణం జరుగుతుందనే విషయాన్ని కూడ ఎల్లప్పుడు మన ముందుంచు కోవాలి. 5 పూటలు అల్లాహ్ సన్నిదిలో ఏకం కావలెను. క్రమం తప్పకుండా జుమాలకు వెళ్ళవలెను. ప్రాపంచిక ఆటపాటలలో పడి మన ప్రార్థనలను మనం మర్చిపోకూడదు. ఒకవేళ మనం మన ప్రార్థనలను మర్చిపోయినచో ఈ మస్జిద్ నిర్మాణం కేవలం బాహ్యముగా ఒక కట్టడముగా భావించబడుతుంది. ఇక్కడ ముసల్మానులు ఒక మస్జిద్‌ను నిర్మించారని మనం ప్రపంచానికి చెప్పగలము. కాని మన ఆచరణలు మాత్రం ఈ మస్జిద్ నుండి శుభములను పొందుటకు, మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సహాయకులలో చేరుటకు అల్లాహ్ దృష్టిలో అర్హులము కాము. వారు (అ) ఇలా తెలిపారు. మనం అల్లాహ్ తాలా అనుగ్రహాలను త్వరలో పూర్తికావడంను చూడదలచినచో మీరు నిరంతరం దుఆలు చేస్తూ నాకు సహాయకులుగా నిలువండి.

కావున నేడు మనలో ప్రతి ఒక్కరు దుఆలు స్వీకరించబడుటకు తమ తమ ప్రార్థనలను జీవిత భాగములుగా మల్చుకోవలెను. తమ పిల్లలకు కూడ నమాజ్‌లు చేయు అలవాటును అలవర్చండి. అల్లాహ్ తాలా తెల్పిన మార్గములను అనుసరించి తమ తమ నమాజ్‌లను భక్తి శ్రద్ధలతో సల్పండి. ప్రత్యేకించి అల్లాహ్ తాలా సన్నిధిలో మోకరిల్లండి. అతని నుండి ఇంకా ఎక్కువ విజయాలను ప్రసాదించమని దుఆలు చేయండి. మనలో ఇవన్నియు లభించిన వారు ఎంతటి అదృష్టవంతులో. అప్పుడు వారు అల్లాహ్ తాలా అనుగ్రహాలను కురువడంను చూస్తుంటారు.

ఒకవేళ మనం మన ప్రార్థనల ప్రామాణికాన్ని పెంచుకున్నచో ధార్మికతకు ప్రపంచంపై ప్రాధాన్యతనిచ్చినచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తో అల్లాహ్ తాలా చేసిన వాగ్దానాలు మన జీవితంలో పూర్తి గావడంను చూస్తుంటాము.

కావున మనం మన స్థితిగతల వైపు ప్రత్యేక శ్రద్ధను చూపవలసి ఉన్నది. ఈ అభివృద్ధి చెందిన దేశాలకు వచ్చి ప్రాపంచికతలో మునిగిపోకండి. ప్రస్తుతం కొంత కాలం నుండి నూతన పౌరసత్వంను పొందినవారు కూడ ఇక్కడి వచ్చారు. కావున ప్రాపంచికతలో మునిగిపోకండి. ఇక్కడ నిర్మించబడే ప్రతి మస్జిద్ ఒక నూతన ఉత్సాహాన్ని ఆసక్తిని మనలో పుట్టించి, అల్లాహ్ తాలాతో అనుబంధాన్ని పెంచునట్లుగా ఉండవలెను. అల్లాహ్ తాలా తన వాగ్దానాలను పూర్తి చేయును. కాని మన ఆచరణల వలన ఆ పూర్తి చేయు కాలంలో ఆలస్యం కాకుండా ఉండకుండా చూసుకోవాలి. లేదా అవి మరొకరి ద్వారా లేదా తరువాత వచ్చే వారి ద్వారా పూర్తి గావించబడేవిగా చేసుకోవద్దు. అలాగైనచో మనం కోల్పోతాము. ఇస్లాంకు విజయాన్ని చేకూర్చుతానని అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో వాగ్దానం చేశాడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను మించిన ప్రియమైన ప్రవక్త అల్లాహ్ తాలా మరెవరు ఉన్నారు?. అయినా కూడ బదర్ యుద్ధంలో హుజూర్ (స) రోదిస్తూనే ఉన్నారు, విధేయులై ఉన్నారు, భయంతో , ధైవభీతితో ఉన్నారు. హుజూర్ (స) అత్యున్నత స్థానానికి చేరుకొని ఉండలేదా?. ఎంతగా రోదించారనగా హుజూర్ (స) దుప్పటి పదే పదే శరీరం నుండి జారిపోయేది. చివరికి హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా విన్నవించు కున్నారు. ఓ రసూలుల్లాహ్! విజయం, సహాయంను గూర్చి అల్లాహ్ తాలా వాగ్దానం చేశాడు కదా!. మరి మీరు ఎందుకు ఇంతగా ఆవేదన చెందుతున్నారు?. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు.

అల్లాహ్ తాలా స్వయంభువు. విజయాన్ని ప్రసాదించుటలో కూడ ఏదైన గోప్యమైన నిబంధన ఉండవచ్చును. అందుకే నేను చాలా భక్తితో అల్లాహ్ తాలాను సహాయం చేయమని వేడుకుంటున్నాను. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 11)


ఆ తరువాత శత్రువులు అనేక సందర్భాలలో దాడులు చేయడం, అన్ని రకాలుగా నష్టాన్ని చేకూర్చుటకు ప్రయత్నించిన కూడ కొన్ని సంవత్సరాల తరువాతనే అల్లాహ్ చరిత్ర చూడని, చరిత్ర వినని ఎంతో గొప్ప విజయాన్ని ప్రసాదించాడు. ప్రాణ శత్రువులు కేవలం ఇస్లాంను స్వీకరించడమే గాకుండా హుజూర్ (స)కు అభిమానులైనారు. తమ ప్రాణాలను కూడ హుజూర్ (స) కోసం అర్పించి ఆదర్శముగా నిలిచారు. ఏ శత్రువు కూడ తమ శవాలను దాటకుండా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు చేరుకోలేడు అని ప్రపంచానికి చాటి చెప్పారు. ఎవరి జీవితంలో అవమానం, అపవాదం లిఖించబడిందో వారిని అల్లాహ్ తాలా నాశనం చేశాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. అల్లాహ్‌లో అంతర్లీనమైన ఆ మహోన్నతుని దుఆల వలనే ఈ గొప్ప విప్లవం వెలుగొందింది.

(బర్కాతుద్దుఆ, రూహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 11)

కావున నేడు కూడ ఆ అల్లాహ్‌లో అంతర్లీనమైన ఆ మహోన్నతుని సత్య దాసుడి దుఆలే తమ సమయంలో పూర్తి గావించబడి ప్రపంచాన్ని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అడుగుజాడలో నడుచునట్లు చేయును. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. నా వారుగా చెప్పుకునేమీరు మీ దుఆలతో మీ సత్కార్యములతో నాకు సహాయంను అందించండి.

నేడు మనం ఈ మస్జిద్‌లో కూర్చొని ఉన్నాము. దీనిని ప్రారంభిస్తున్నాము. దీని పేరు కూడ ఫతహాయే అజీం మస్జిద్ అని పెట్టాము. ఈ పేరును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి దైవవాణులు, భవిష్యవాణులను ఆధారం చేసుకోని పెట్టడం జరిగింది. వారు (అ) అల్లాహ్ తాలా నుండి సమాచారంను పొంది డ్యూయి వినాశనంను గూర్చి భవిష్యవాణి చేశారు. వారు (అ) ఇలా తెలిపారు. అత్యంత వైభవోపేతమైన ఈ విజయం అతి త్వరలో బహిర్గతమగును. (హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 511) ప్రపంచం కూడ చూసింది. 15 నుండి 20 రోజుల మధ్య కాలంలోనే అల్లాహ్ తాలా అతనిని అంతమొందించాడు. ఎంతో అవమానకరంగా అంతమొందించ బడ్డాడు. అంతకు ముందు అల్లాహ్ తాలా అతనితో ఎలా వ్యవహరించాడు దాని వివరణ వేరుగా ఉన్నది. మొత్తానికి అతని వినాశనపు చిహ్నంను అల్లాహ్ తాలా నుండి సమాచారం పొందివారు (అ) ఫతహ్‌యే అజీం అని నామకరణం చేశారు. నేడు అందులోని మరో అడుగుగా ఈ నగరంలో మనం మస్జిద్‌ను ప్రారంభిస్తున్నాము. వారి (అ) దైవవాణిలోని ఒక భాగాన్ని మనం నేటి 115 నుండి 120 సంవత్సరాలకు పూర్వం పూర్తి కావడాన్ని చూశాము. ఆ భవిష్యవాణి రెండవ భాగాన్ని నేడు పూర్తిగావడాన్ని మనం చూస్తున్నాము. 115 లేదా 120 సంవత్సరాలకు ముందు ఆనాటి వార్త పత్రికలలో అవి కూడ ప్రాపంచిక పత్రికలు వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి చాలెంజ్‌ను తమ పత్రికలలో ప్రచురించారు. ఆ తరువాత అతని వినాశనంకు చెందిన వార్తను కూడ ప్రచురించారు. ఇది దేవుని సంకేతం. దీనిని ప్రపంచీకులు అంగీకరించారు. ఒక





పత్రికలోని కొంత భాగాన్ని నేను మీ ముందు ప్రస్తావించుతాను. ఎక్కువగా కాదు. 23 జూన్ 1907 నాటి దా సండే హేరల్డ్ బోస్టెన్ పత్రిక హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను గూర్చి పరిచయపదాలు వ్రాసారు. ఆ తరువాత వారి (అ) వాగ్దానాలను, చాలెంజ్‌లను కూడ ప్రచురించారు. ఆ తరువాత డ్యూయిని గూర్చి కూడ వ్రాసారు. ఆ పత్రికలో ప్రచురించబడిన కొన్ని పదాలను మీ ముందు చదివి వినిపిస్తాను. అతడు ఇలా వ్రాసాడు. ఆ వార్తకు ఈ విధముగా శీర్షకను ఏర్పాటు చేశాడు.

మసీహ్ అయినా మిర్జా గులాం అహ్మద్ గారు చాలా గొప్పవారు. వారు డ్యూయి అవమానకరమైన మరణంను గూర్చి భవిష్యవాణి చేశారు. ఇప్పుడు వారు తావూన్, వరదలు, భూకంపాలు సంభవిస్తాయని భవిష్యవాణి చేస్తున్నారు. మరల ఇతడు ఇలా వ్రాసాడు: ఆగష్టు మాసపు 23 రోజులు గడిచిపోయాయి. భారతదేశానికి చెందిన ఖాదియాన్ నగరపు మిర్జా గులాం అహ్మద్ తనకు తాను రెండవ ఏలియాగా కూడ ప్రకటించుకున్న అలెగ్జెండర్ డ్యూయి మరణంను గూర్చి భవిష్యవాణి చేశారు. మరుసటి సంవత్సరం మార్చిలో ఈ భవిష్యవాణి పూర్తి గావించబడింది. మరల ఇలా వ్రాసాడు. భారత దేశానికి ఈ వ్యక్తిప్రపంచపు తూర్పు దేశాలలో చాలా సంవత్సరాల నుండి ప్రాముఖ్యతను పొందుతున్నారు. వారి ప్రకటన ఏమిటనగా చివరి కాలంలో ఏ స్వచ్ఛమైన మసీహ్ రావలసి యున్నదో ఆ మసీహ్ తానే అని ప్రకటన చేశారు. దేవుడు కూడ వారికి గౌరవాన్ని కల్పించాడు. అమెరికాలో మొదటిసారి వారి ప్రస్తావన 1903లో జరిగింది. మూడవ ఏలియాతో వారి వాగ్వివాదం జరిగింది. డ్యూయి మరణించిన తరువాత భారతదేశపు ప్రవక్త కీర్తి ప్రతిష్టలలో శిఖర స్థాయికి చేరుకున్నారు. ఎందుకనగా వారు డ్యూయి మరణంను గూర్చి తెల్పినారు. అదేమనగా, వారి అనగా మిర్జా గారి జీవితంలోనే చాలా బాధలను దు:ఖాలను అనుభవిస్తూ డ్యూయి మరణించును. ఆ తరువాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పక్షంలో అతడు ఈ విధముగా వ్రాసాడు. మిష్టర్ డ్యూయి ఒకవేళ నా వాగ్వివాదపు అభ్యర్థనను స్వీకరించి, బహిరంగా, లేదా నామ మాత్రముగా నాకు పోటిగా నిలిచినచో నేను చూస్తుండగానే అతడు చాలా నిరాశ నిస్పృహలతో దు:ఖంతోఈ ప్రపంచం వదిలి వెళ్ళిపోవును.

మరల ఇలా వ్రాసాడు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పక్షంలో మరల ఇలా వ్రాసాడు. చూడండి! ఒకవేళ మిష్టర్ డ్యూయి ఈ పోటి నుండి పారిపోయినచో ఆ పారిపోవు విధానం కూడ అతని ఓటమికే సంకేతమని నేడు నేను అమెరికా మరియు యూరప్ ప్రజలను సాక్షిగా నిలబెడుతున్నాను. ఈ విధానం వలన అతని ప్రకటనలన్నియు మరియు ఇల్యాస్‌గా పరివర్తనం చెందడం కేవలం నోటి మాటలుగా, మోసం, ద్రోహమైనవిగా ప్రజలు ఖచ్చితముగా విశ్వసించవలెను. ఈ విధముగా అతడు మరణం నుండి పారిపోవాలని చూస్తున్నాడు. కాని వాస్తవానికి ఇలాంటి ఒక గొప్ప వాగ్వివాదాన్ని తిరస్కరించడం కూడ ఒక మరణంగానే చెప్పుకోవచ్చును. కావున నిశ్చయముగా అర్థం చేసుకోండి. అతని సేహూన్ నరగంపై త్వరలోనే ఒక విపత్తు సంభవించును. ఎందుకనగా ఈ రెండు విధానాలలో ఒక విధానం అతనిని చుట్టు ముట్టును. ఇప్పుడు నేను ఈ వ్యాసాన్ని ఈ దుఆ తో ముగిస్తున్నాను. ఓ సర్వశక్తి వంతుడైన మరియు సంపూర్ణమైన దైవమా! ఎల్లప్పుడు ప్రవక్తలపై బహిర్గతం అవుతూనే వస్తుంది, బహిర్గతం అవుతూనే ఉంటుంది. ఈ తీర్మాణంను త్వరగా చేయుము. పగట్ మరియు డ్యూయి యొక్క అబద్దాన్ని ప్రజలపై బహిర్గతం చేయుము. ఎందుకనగా ఈ కాలంలో నీ అమాయక ప్రజలు తమను పోలిన ఒక మానవున్ని పూజిస్తున్నారు. నీ నుండి చాలా దూరంగా వెళ్ళిపోయారు.

మరల పత్రిక వారు ఇలా వ్రాసారు: ప్రారంభంలో డ్యూయి ఈ తూర్పు దేశపు ప్రవక్త తరుపు నుండి వచ్చిన చాలెంజ్ పట్ల ప్రజలు ఏ మాత్రం ఆసక్తిని చూపలేదు. కాని 26 సెప్టెంబర్ 1930లో అతడు తన జాయిన్ నగరంలో ఇలా అన్నాడు. ప్రజలు అప్పుడప్పుడు నన్ను మీరు ఇలాంటి వ్యక్తులకు ఎందుకు సమాధానం ఇవ్వడం లేదు అని అడుగుతున్నారు. మరల ఇలా అన్నాడు. ఇలాంటి ఈగలకు, దోమలకు నేను సమాధానం ఇవ్వాలని మీరు భావిస్తున్నారా?. ఒకవేళ నేను వారిపై నా కాలును పెట్టినచో నేను వారిని నలిపి వేయుదును. వారు ఎగిరిపోవాలని, ప్రాణాలను దక్కించుకోవాలని నేను వారికి అవకాశాన్ని ఇస్తున్నాను. కేవలం ఒకేఒక సారి అతడే ఏదో విధముగా తనకు మిర్జా గులాం అహ్మద్‌గురించి తెలుసు అని వ్యక్తపర్చినాడు. అతడు మిర్జా గారిని తెలివి తక్కువ ముహమ్మదియ్య మసీహ్ అనే పేరుతో ఉచ్చరించాడు. నవూజ్ బిల్లాహ్. 12 డిసంబర్ 1903న మరల ఇలా వ్రాసాడు. ఒకవేళ నేను దేవుని ప్రవక్తను కానిచో దేవుని ఈ భూమండలంలో మరెవ్వరు కూడ ప్రవక్త కాలేరు. ఆ తరువాత వచ్చిన జనవరి మాసంలో అతడు ఇలా వ్రాసాడు. ప్రజలను తూర్పు, పశ్చిమం, దక్షణం, ఉత్తరపు దిశలనుండి బయటికి తీసుకరావడం నా పని. వారిని ఈ నగరంలో మరియు ఇలాంటి ఇతర సీహూన్ నగరాలలో నివసింప జేయాలి. ముసల్మానులు నామరూపాలు లేకుండా పోయే వరకు ఇదే నా పని. అల్లాహ్ మనకు ఆ రోజు చూపించుగాకా!. ఇలా ఆ డ్యూయి వ్రాసాడు. కాని నిజానికి మిర్జా గారు వారికి పదే పదే చాలెంజ్‌ను ఇచ్చేవారు.

మరల పత్రికవారు ఇలా వ్రాసారు. మిర్జా గారు పదే పదే వారితో చాలెంజ్ చేశారు. అదేమనగా మన ఇరువురిలో ఎవరు అసత్యవంతులో వారు ఇతరుల జీవితంలోనే నాశనం కావలని అల్లాహ్ తో దుఆ చేయుము. డ్యూయి ఏ స్థితిలో మరణించడనగా చివరికి అతని మిత్రులు కూడ అతనిని వీడి వదిలిపోయారు. అతని అదృష్టం దురదృష్టంగా మారిపోయింది. అతడు పక్షవాతానికి గురైనాడు. మతి స్థిమితంను కోల్పోయాడు. అలా భయంకరమైన చావుతో చచ్చిపోయాడు.

అతని మరణంతోనే సీహూన్ నగరంలో అంతర్గత విభేదాల కారణంగా నాశనమైపోయింది. మిర్జా గారు ముందుకు వచ్చారు. వారు ఎంతో స్పష్టముగా తాను ఆ చాలెంజ్‌లో లేదా భవిష్యవాణిలో విజయం సాధించానని తెలిపారు. ఆపై వారు ప్రతి సత్యవంతుడిని ఈ సత్యాన్ని స్వీకరించమని వారు ప్రకటించినట్లుగానే ఆహ్వానించారు. వారి అమెరికా శత్రువులపై పడిన ఆ విపత్తును దేవుని ప్రతీకారంగా మరిము దేవుని న్యాయబద్ధమైన తీర్పుగా ప్రజల ముందు ప్రవేశపెట్టాడు. మనం డ్యూయి జీవిత పరిస్థితులను చూసి కొన్ని ప్రత్యేక పరిస్థితులను చూస్తూ శత్రువు మరణాన్ని చూసి ఆనందించకూడదని ఏ విధముగానైతే ఒక అనుచరుడు అనగా ఒక అహ్మదీయుడు తెల్పినట్లుగా అలాంటి ఆలోచనలు మన మేధస్సులో చాలా దూరంగా ఉన్నాయి. మేము ఆ వాస్తవాలను తమ లక్ష్యాలకోసం, సత్యాన్ని ఇంకా స్పష్టముగా తెలుసుకోవడం కోసం ప్రచురిస్తున్నాము. ఇస్లాం యొక్క పవిత్రమైన ధర్మము మృతుల చెడును చాటిచెప్పమని బోధించడం లేదని తెల్పడంలో ఎలాంటి అనుమానం లేదు. అలాఅని వాస్తవాలను కూడ ఈ సమయంలో దాచిపెట్టాలని దాని అర్థం ఏమాత్రం కాదు. వాటిని బహిర్గతం చేయడం వలన సమాజానికి నిజానిజాలు, మరియు మానవత్వం, వాస్తవికత వంటివి దేవుని కొరకు అవుతుంది. మరల అహ్మదీయులను ఆధారం చేసుకొని ఈ విధముగా వ్రాసాడు. డ్యూయిని కష్టాలకు గురి చేసి, చివరికి సమయానికి ముందే మరణాన్ని ప్రసాదించి, బాధలను, శిక్షలను అవతరింపజేసి అల్లాహ్ తాలా తన తీర్పును వినిపించాడు. ఏ విధముగానైతే అతడు తన ప్రవక్తలకు ఈ సంఘటన జరుగడానికి 3 నుండి 4 సంవత్సరాలకు పూర్వమే తెలియజేస్తాడో అదే విధముగా జరుగును.

(సండే హేరల్డ్ బోస్టన్ జూన్ 23, 1907 మెగజిన్ సెక్షన్)

ఇది ఒక పత్రిక. దీనిని ఉదాహరణగా నేనుమీ ముందు ప్రస్తావించాను. నిశ్చయముగా ఇది ఒక విజయమే. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యానికి ఇదొక గొప్ప అధారం. కాని నేను తెల్పినట్లుగా వారి అలైహిస్సలాం గారి లక్ష్యం చాలా విస్తారముగా ఉన్నది. ఇది కేవలం ఒక పోటిపడిన ప్రాంత ప్రస్తావన.

ఎప్పుడైతే మనం ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అడుగుజాడలో ప్రపంచాన్ని తీసుకవస్తామో అప్పుడే మనకు నిజమైన ఆనందం ఎప్పుడు కల్గుతుంది. ఇందుకోసం మనం ఇప్పుడు ఈ మస్జిద్‌ను నిర్మించడంతో పాటు ప్రచారం కోసం నూతన మార్గాలను అన్వేషించవలెను.

ముహమ్మదియ్య మసీహ్ ఆధారాలను ప్రపంచం ముందు ప్రవేశపెట్టాలి. గతంలో కన్న ఎక్కువగా తమ ఆచరణాత్మక మరియు ఆధ్యాత్మిక స్థితిగతులను చక్కదిద్దుకోవడం కోసం ప్రయత్నించాలి. నేను తెల్పినట్లుగా నిజమైన అత్యంత వైభవోపేతమైన విజయం మక్కా విజయమే. మక్కాను జయించిన తరువాత ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఖులాఫాయే రాషిదీన్‌లు ఆ తరువాత వచ్చిన ముసల్మానులు ప్రచార కార్యక్రమాలను నిలిపి వేశారా?. ఇస్లాం సందేశాన్ని ప్రపంచ దేశాల నలుమూలలకు చేరవేయడం కోసం పూర్తి స్థాయిలో ప్రయత్నాలే చేయలేదా?. యుద్ధాలతోనే ప్రాంతాలను జయించలేదా?. యుద్ధాలు జరిగినవి. కాని వాటి ద్వారా ధర్మాన్ని వ్యాపింపజేయలేదు. మనస్సులను జయించారు. అందుకే సర్వంను అర్పించుటకు ప్రజలు తండోపతండాలుగా వచ్చి ఇస్లాంలో చేరేవారు. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా లభించిన ఈ విజయాన్ని నిరంతరం ప్రచారం మరియు దుఆలతో ఇంకా పటిష్టం చేయవలసిన అవసరం ఉ న్నది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించే వారిని పూర్వికులతో కలిసిన చివరి బృంద సభ్యులలో పరిగణించడం జరుగుతుంది. కావున మన పూర్వికులు ప్రచారం చేయడంను మానుకున్నారా?. తమ ఆధ్యాత్మిక మరియు

గుణగణాల స్థితులను చక్కదిద్దుకోవడంను మానుకున్నారా?. నమాజ్‌ల ప్రామాణికాలను తగ్గించుకున్నారా?. ముసల్మానులలో ఇవన్నియు ఉన్న అన్ని రోజులు ఇస్లాం అభివృద్ధి చెందుతూనే ఉన్నది. కాని ముసల్మానులు ప్రపంచం వైపు మ్రొగ్గు చూపిన మరియు ధార్మికత ప్రామాణికం తగ్గిన రోజు నుండే, ప్రార్థనల వైపు ఆసక్తి తగ్గిన రోజు నుండి వారిలో క్షీణత ప్రారంభమైనది. ఇలా జరుగడానికి కారణం కూడ ఇది అల్లాహ్ తాలా ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో చేసిన వాగ్దానం ప్రకారం అనగా ప్రళయ దినము వరకు ఈ ధర్మాన్ని స్థిరముగా ఉంచుతూ, పటిష్టత కల్పించడం కోసం జరిగింది. అందుకే చివరి కాలంలో మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్‌ను పంపవలసి యుండెను. అలా అల్లాహ్ తాలా మసీహ్ మౌవూద్ పంపాడు, వారు (అ) ప్రపంచానికి తమ అవతరణను గూర్చిన సమాచారాన్ని అందించారు. ప్రచార సామాగ్రి లేకున్నా కూడ యూరప్ మరియు అమెరికా మరియు ప్రపంచ ఇతర అనేక దేశాల వరకు కూడ తమ సందేశాన్ని చేరవేశారు. ఆ సందేశం ఏ స్థాయిలో చేరిందో ద్యాయిని ఆధారం చేసుకొని మనం చూస్తూనే ఉన్నాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా అల్లాహ్ తాలా ఇస్లాం యొక్క పునరుద్ధరణ కార్యక్రమానికి ఏ భీజమైతే వేయించాడో ఆ విత్తనం ప్రపంచంలో ఎంతో వైభవంగా పెరుగుతూ, వ్యాపిస్తూ, ఫలలాను ఇస్తూ పోతూనే ఉన్నది. అల్లాహ్ తాలా వారి(అ)తో అసంఖ్యామైన వాగ్దానాలను చేశాడు. వారికి దైవవాణి ద్వారా ఇలా తెలిపాడు. " దేవుడు నిన్ను ఒంటరిగా వదిలి పెట్టువాడు కాదు. దేవుడు నీకు అసాధారణమైన గౌరవ మర్యాదలను కల్పించును, ప్రజలు నిన్ను కాపాడలేరు కాని నేను నిన్ను కాపాడుతాను. "

(ఇజాలే అవ్‌హామ్, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 442)

ఇలాంటి అసంఖ్యామైన వాగ్దానాలున్నాయి. వీటిని అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేశాడు. అల్లాహ్ తాలా ఏ విధముగా తన వాగ్దానాలను పూర్తి చేస్తువస్తున్నాడో చెప్పడానికి 123 సంవత్సరాల జమాఅత్ చరిత్ర అందుకు నిదర్శనంగా ఉన్నది. నేడు ఈ జమాఅత్ ప్రపంచంలోని 220 దేశాలకు వ్యాపించింది. ఇది అల్లాహ్ తాలా యొక్క పని. అతడు ఈ సందేశాన్ని చేరవేయు సామాగ్రిని అందించాడు. ప్రపంచీకులు నేడు మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని ని మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్‌గా గుర్తిస్తుంది. వారు (అ) ప్రతి వ్యతిరేకిని పోటికి ఆహ్వానించారు. కాని వ్యతిరేకులకు తప్పించుకోవడం తప్ప మరో మార్గం లేకుండెను. అల్లాహ్ తాలా వారిని నాశనం చేశాడు. ఆఁ ప్రవక్తల జమాఅత్‌ను వ్యతిరేకించడం కొనసాగుతూనే ఉంటుంది. కాని శత్రువులు కోరుకున్నది మాత్రం ఎన్నడు పొందలేరు.

అహ్మదియ్య జమాఅత్‌తో కూడ ఇలాగే జరుగుతున్నది. జమాఅత్‌ను అంతం చేయడానికి శత్రువులు వేయని ఎత్తుగడలు లేవు, ప్రదర్శించని బల ప్రయోగాలు లేవు, తమ శక్తి సామార్థ్యములన్నింటిని వెచ్చించారు. నేడు కూడ వెచ్చిస్తూనే ఉన్నారు. బలహీన విశ్వాసులు వీటిని చూసి విశ్వాసాన్ని కోల్పోతారు. కాని ఒక్కరు వెళ్ళినచో అల్లాహ్ తాలా వేలాది మందిని జమాఅత్‌లో చేర్చుతాడు.

కావున మనం స్వచ్ఛతతో కూడిన విశ్వాసపు వాగ్దానం చేసినచో, హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ గారే ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం అవతరించిన మసీహ్ మౌవూద్ అని మనం ప్రకటిస్తున్నచో మనం మన శక్తి సామర్థ్యములన్నింటిని ఉపయోగిస్తూ మసీహ్ మరియు మహ్దీల సహాయకులుగా నిలబడాలి. ఇందుకోసం అనుచరులు చూపిన ఆధర్శాన్ని మనం చూపాలి.

మనం ముసల్మానులను కూడ ఒకే ధర్మంపై నిలబెట్టి వారిలోని అన్ని రకాల దురాచారాలను దూరం చేయుటకు ప్రయత్నించాలి. ముస్లిమేతరులకు కూడ ఇస్లాం యొక్క అందమైన బోధనలను పరిచయం చేయాలి. వారిని కూడ ఏకేశ్వరుడైనా అల్లాహ్ ను ఆరాదించేవారిగా మరియు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కోసం దరూద్ పంపువారిగా మార్చాలి. అప్పుడే మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో చేసిన బైఅత్ యొక్క హక్కును నెరవేర్చిన వారము అవుతాము. లేనిచో మనం చేసే బైఅత్ వాగ్దానం కూడ కేవలం ప్రగాల్బాలకే అని అనబడతుంది. దీని సాధన కోసం మనం మన నమాజ్‌ల ప్రామాణికాలను పెంచుకోవాలి. లేనిచో మస్జిద్‌లన నిర్మించడం అర్ధరహితమే అవుతుంది. మనం మన జీవిత పరమార్ధాన్ని, జీవిత లక్ష్యాన్ని గ్రహించినప్పుడే మనం నమాజ్‌లను చదువగలము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెల్పుచున్నారు. మానవుడు తన జీవిత లక్ష్యాన్ని తానే స్వయముగా ఏర్పాటు చేసుకోలేడు. ఈ పని మానవున్ని సృష్టించిన దేవునిది. అందుకే అల్లాహ్ తాలా వమా ఖలఖ్‌తుల్ జిన్నా వల్ ఇన్‌సా ఇల్లా లియాఅబుదూన్ (అజ్జారియాత్:57) అనగా నేను మానవులను జిన్నాతులను నమాజ్‌లను సల్పడం కోసమే సృష్టించాను అని తెల్పినాడు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ సూక్తిని అనేక చోట్ల ఎంతో వివరముగా తెలియజేశారు. ఒక సందర్భములో వారు (అ) ఇలా తెలిపారు. " మానవున్ని సృష్టించడం వెనుక ఉన్నటు వంటి ఉద్దేశమేమనగా అతడు తన సంరక్షకుడిని గుర్తించవలెను. అతని పట్ల విధేయుడై ఉండవలెను. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా వమా ఖలఖ్‌తుల్ జిన్నా వల్ ఇన్‌సా ఇల్లా లియాఅబుదూన్‌లో తెలిపాడు. అనగా నేను జిన్నాతులను మరియు మానవులను వారు నన్ను ఆరాధిస్తారనే ఉద్దేశంతో సృష్టించాను. కాని విచారకరమైన విషయమేమనగా అధికులు ప్రపంచంలో అడుగుపెడుతూనే యువ్వనంలోకి అడుదుపెడుతూనే తమ కర్తవ్యాలను నెరవేర్చడానికి బదులుగా, తమ జీవిత లక్ష్యయాలను, ఉద్దేశాలను దృష్టియందుంచుకోవాడానికి బదులుగా వారు దేవున్ని వదిలివేసి ప్రపంచం వైపు మ్రొగ్గుచూపుతున్నారు. ప్రాపంచిక సంపదలు మరియు దాని గౌరవ మర్యాదలను పొందడం కోసం ఎంతగా మునిగి పోతుంటారనగా వారు దేవునికి చాలా తక్కువ భాగాన్ని కేటాయిస్తారు. అనేక మంది ప్రజల హృదయాలలో ఆ భాగం కూడ ఉండదు. వారు ప్రపంచంలోనే మునిగి తేలుతుంటారు. దేవుడు ఉన్నాడనే విషయం కూడ వారికి తెలియదు. ఆఁ ప్రాణాలను హరించుటకు వచ్చిన దూతలను చూసినప్పుడు వారికి దేవుడున్నాడని తెలుస్తుంది. " (మల్పూజాత్, సంపుటి 7, పుట 177-178, ఎడిషన్ 1984) మరణ సమయం ఆసన్నమైనప్పుడు. మనం నేటి కాలపు ఇమాంను విశ్వాసించాము అని వాగ్దానం చేస్తుంటాము. కావున మనం ఇలాంటి జీవితాన్ని జీవించకూడదు. మనం మన జీవిత లక్ష్యాన్ని గుర్తుంచుటకు ప్రయత్నించాలి. మరియు నమాజ్‌ల హక్కులను చెల్లించాలి. ఎప్పుడైతే మనం స్వయముగా ప్రయత్నిస్తూ, అల్లాహ్ తాలా యొక్క సహాయ సహకారాలను పొందుటకు ప్రయత్నిస్తామో అప్పుడే ఈ అందమైన మస్జిద్ వైపు ప్రజలకు ఆసక్తి ఎప్పుడు కల్గుతుంది. అప్పుడే మనం ఇస్లాం యొక్క సందేశాన్ని నిజమైన రూపంలో చేర్చగలము. అప్పుడే మనం మసీహ్ మౌవూద్ (అ) లక్ష్యాన్ని నెరవేర్చగలము. మనం మన ప్రార్థాన హక్కులను చెల్లించనంత వరకు ఇది సాధ్యం కాదు. కావున ప్రతి అహ్మదీయుడు ఈ అంశాన్ని గూర్చి ఆలోచించాలి. దీనిని తమ జీవిత లక్ష్యముగా మల్చుకోని ప్రయత్నించాలి. అతని ప్రార్థనల హక్కులను చెల్లించాలి. అప్పుడే అల్లాహ్ తాలా అనుగ్రహాలను పొందగలము. తమ ప్రాపంచిక పరలోక జీవితాలను చక్కదిద్దుకోగలము.

కావున నేడు మనం ఈ మస్జిద్ ప్రారంభోత్సవం చేసుకున్న మనం మన జీవిత లక్ష్యాన్ని గుర్తించి, దాని వాస్తవికతను తెలుసుకున్నప్పుడే ఇది వైభవోపేతమైనదిగా భావించబడుతుంది. లేనిచో ప్రపంచంలో ఎన్నో అందమైన అంసఖ్యాక మస్జిద్‌లు ఉన్నాయి. ఎంతో గొప్ప గొప్ప మస్జిద్‌లున్నాయి. కాని అక్కడికి వచ్చిపోయే వారు తమ జీవిత లక్ష్యాన్ని పూర్తిచేయువారు కానివారగుదురు. ఆరాధనలు అనగా త్వర త్వరగా 5 పూటల నమాజ్‌లను చదవడం కాదు. లేదా కొన్ని నమాజ్‌లను వంగిలేచి వెళ్ళిపోవడం కాదు. ఆరాధనలు అనగా నమాజ్‌ల యొక్క హక్కును చెల్లించడం. నమాజ్‌లను శ్రద్ధతో సల్పడం. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక వ్యక్తిని మూడు నుండి నాలుగు సార్లు నమాజ్ సల్పమని సూచించారు. అందుకు గల కారణం ఆ వ్యక్తి నమాజ్ యొక్క హక్కును చెల్లించడం లేదు. ఏ విధముగానైతే భక్తి శ్రద్ధలతో నమాజ్ సల్పవలెనో ఆ విధముగా సల్పలేక పోవుచుండెను. (సహి బుఖారిచ కితాబుల్ అజాన్. బాబ్ వ జూబుల్ ఖిరాఅతు లిల్ ఇమామ్ ..... హదీస్ 757)

కావున నమాజ్‌లను వాటి హక్కులను నెరవేర్చుతూ సల్పవలెను. అప్పుడే అల్లాహ్ తాలా అనుగ్రహాన్ని మనం పొందగలము. అప్పుడే నమాజ్‌లు స్వీకరించ బడుతాయి. అప్పుడే అల్లాహ్ తాలా కూడ తన దాసుల హక్కులను చెల్లించును. ప్రజల హక్కులను హరించేవారిని గూర్చి అల్లాహ్ తాలా ఇలా తెల్పుచున్నాడు. వారి నమాజ్‌లు వారి వినాశనానికి కారణమవుతాయి. అవి వారి ముఖముపైనే త్రిప్పి కొట్టబడుతాయి. కావున మన లక్ష్యం మస్జిద్‌లను జనావాసాలుగా మార్చడం. అల్లాహ్ తాలా ఆదేశాలకు అనుగుణముగా నడుచుకుంటూ మస్జిద్‌లను నింపడం. అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు నమాజ్‌లను సల్పవలెను. సల్పువారు కావలెను.

ఏ వ్యక్తికైతే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చాలెంజ్‌ను ఇచ్చారో అతడు ఏమి కోరుకునేవాడు?. అతడు ధర్మం పేరుతో ప్రపంచంలో తన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని చూశాడు. ఇందుకోసం అతడు మసీహ్ అలైహిస్సలాం పేరును వాడుకున్నాడు. అతడు ముహమ్మదియ్య మసీహ్‌ని ఇది చేస్తాను, అది చేస్తాను అని పెద్ద పెద్ద వాగ్దానాలను చేశాడు. వాటిని నేను ఒక పత్రికను ఆధారం

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 10 NOV 2022 Issue No. 45.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

చేసుకొని మీ ముందు వినిపించాను. కాని హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతనికి దుఆను గూర్చి చాలేంజ్ ఇచ్చినప్పుడు అతని వాస్తవం బహిర్గతమైంది. ప్రపంచం మొత్తం డ్యూయి యొక్క అవమానంను, అపఖ్యాతిని చూసింది. ఎంత స్పష్టమైన సంకేతముగా బహిర్గతమైనదనగా పత్రికల వారు కూడ దానిని అంగీకరించారు. ఎందుకనగా అంగీకరించకుండా మరోదారి లేదు. వారు మిర్జా గులాం అహ్మద్‌ను విజేయుడిగా ప్రకటించారు. కావున మనం ఇంత గొప్ప విజయానికి చిహ్నముగా ఒక మస్జిద్‌ను నిర్మించి సంతోషించుదామా?. నేను ముందుగా తెల్పినట్లుగా మనం హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి దుఆల ఫలములను తింటున్నాము. తిన్నాముకూడ. కాని హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మాత్రం తమను విశ్వసించేవారిని అల్లాహ్ తాలాతో అనుబంధము ఏర్పడునట్టి మార్గాలలోనే నడవమని చెప్పారు. హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కేవలం నాశనం చేయడం కోసమే చాలెంజ్‌ను ఇవ్వలేదు. ఇస్లాం వైభవాన్ని చాటి చెప్పడం కోసం, ప్రపంచాన్ని ఇస్లామీయ పతాకం క్రిందికి తీసుకరావడం కోసం చాలెంజ్ ఇచ్చారు. ఇకపై ముహమ్మదియ్య మసీహ్ ప్రభుత్వమే ప్రపంచంలో కొనసాగుతుందని తెల్పడానికి ఇచ్చారు. వారే హ॥జ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పతాకంను ఎగరవేసి ఏకేశ్వరుడైన అల్లాహ్ ప్రభుత్వాన్ని ప్రపంచంలో సుస్థిరపర్చారు.

కావున మేము మసీహ్ మౌవూద్ జమాఅత్‌లో చేరినామని వాగ్దానం చేస్తున్న మనము ముహమ్మదియ్య మసీహ్ సందేశాన్ని దేశ నలుమూలలకు చేరవేయుటకు ప్రయత్నించాలి. ఇదే మన కర్తవ్యం. ఇదే మన పని. దేవుని ఏకేశ్వరత్వంను వారిపై నిరూపించాలి. మనం అల్లాహ్ తాలాతో మన వ్యక్తిగత అనుబంధాన్ని ఏర్పర్చుకున్నప్పుడే, నిష్టాపరతలో ముందుకు వెళ్ళినప్పుడే ఈ పని సాధ్యమవుతుంది.

హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. మన జమాఅత్ వారికి ప్రత్యేకించి నిష్టాపరత చాలా ముఖ్యం. ప్రత్యేకించి వారు ఒక మహోన్నతునితో అనుబంధాన్ని ఏర్పర్చుకున్నారు.... ఆ మహోన్నతుడు అవతారుడిగా వాగ్దానం చేశాడు. ఆ నిష్టాపరత వలన ప్రజలు ఎంతటి ఈర్ష్యా, రాగద్వేషాలకు గురైనా, అన్యారాధనలకు అలవాటు పడినా, ప్రపంచంలో ఎంతగా లీనమైపోయినా వారందరు ఈ విపత్తుల నుండి కాపాడబడుదురు. ”

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 10, ఎడిషన్ 1984)

కావున అంతరంగిక పరిశుద్ధత కూడ మనకు చాలా ముఖ్యం. ఈ అంతరంగిక పరిశుద్ధత ఏర్పడినప్పుడే నిష్టాపరత పుట్టుకొస్తుంది. అప్పుడే ప్రపంచం సంకేతాలపై సంకేతాలను బహిర్గత మవుచుండగా చూస్తుంటారు. ఈ స్థితిలోనే మిక్కిలి విజయాలను పొందే మార్గాలు తెరుచుకోబడుతాయి. ఇన్షా అల్లాహ్. ఈ స్థితి ద్వారానే మనం వైభవోపేతమైన విజయ వాస్తవికతను చూడగలము. కావున ఓ ముహమ్మదియ్య మసీహ్ సేవకులారా! ప్రతి విజయపు సంకేతం మనలో ఒక పరివర్తనానికి నాంది పలకాలి. కావున ఈ రోజును కూడ మనం పరివర్తనం చెందు రోజుగా మల్చుకొనుటకు సంకల్పించుకోవాలి.

మన పిల్లల కొరకు , మన వారసుల కొరకు కూడ ఈ రోజు ఒక ఆధ్యాత్మిక పరివర్తనంను సృష్టించునది కావలెను. లేనిచో డ్యూయి వినాశనం ద్వారా లేదా ఈ నగర వాసులకు డ్యూయి పేరు తెలువకుండా పోయినందున వారికి మనం డ్యూయిని గూర్చి పరిచయం చేయడం వలన మనకు ఎలాంటి ప్రయోజనం కలుగదు. ఈ వైభవోపేతమైన భవిష్యవాణి పూర్తిగావడం వలన మనలో ఒక పరివర్తనం వచ్చినప్పుడు, ఒక గొప్ప వైభవోపేతమైన పరివర్తనం వచ్చినప్పుడు మాత్రమే మనకు ప్రయోజనం కలుగును. అప్పుడే మన ప్రాంతీయులు మరియు ప్రపంచీకులు కూడ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శిష్యత్వంను తమ భుజాలపై మోయుదురు. దేవుని ఏకేశ్వరత్వంను అంగీకరించుదురు. అందుకోసం అన్ని రకాల త్యాగాలకు సిద్ధముగా ఉంటారు.

అల్లాహ్ తాలా మనకు మన వారసులకు ఈ స్థాయిని పొందు భాగ్యాన్ని కల్పించుగాకా! ఆమీన్.

మానవుడు ఆశ్చర్య పడే విధముగా అల్లాహ్ తన దాసులతో వ్యవహరించును. కాని ఆరాధన అనే నిబంధన గలదు. ఇటువంటి వ్యక్తి అంతము తప్పక శుభమగును. బాహ్యముగా అతడు ప్రాపంచిక వ్యక్తుల దృష్టిలో అవమానమును ఎదుర్కొనును. కాని తుదకు అతడు సత్కారము పొందును. బాహ్యముగా అతడు నిందకు గురికావచ్చును. కాని తుదకు అతడు సత్కార్యుడని తేలును. ఒక రకంగా అతని ఆరంభము ఆరాధన కాగా అతని అంతము సహాకారమగును.” అనగా అల్లాహ్ సరియైన దాసుడై అతన్ని ఆరాధాంచినచో, అతని దాసునిగా యున్నచో అల్లాహ్ సహాయము వెంట యుండును. అల్లాహ్ తాలా ప్రతి దుష్టమునకు వ్యతిరేకముగా సహకరించును.

తన శిశువులపై మంచి ప్రభావము వేయుట, సత్కార్యములను పంచి పెట్టుట, శిశువుల శిక్షణ, మానవత్వము పట్ల కలత విషయములో ఒక సాధారణ బోధకుడు, అల్లాహ్ పంపిన అవతారుని మధ్య చాలా వ్యత్యాసముండును. దీనిని ఒక ఉదాహరణతో వివరించుచు హ॥జ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. హ॥జ్రత్ మున్షి అహ్మద్ జాన్ లుధ్యానా గారు హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటన చేయక ముందే మృతి చెందిరి. కాని వారి ఆధ్యాత్మిక కాంతి చురుకుగా వున్నందున ప్రకటన కంటే ముందే వారు హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఇట్లు వ్రాసిరి.

ہم مریضوں کی ہے تمہی پہ نگاہ     تم مسیحا بنو خدا کیلئے

అనగా మా లాంటి రోగుల చూపు మీపైనే యున్నది. మీరు అల్లాహ్ కొరకు మసీహా (వైద్యులు) కాగలరు.

వారు (అనగా మున్షి అహ్మద్ జాన్ గారు) తమ సంతానమునకు ఉపదేశించిరి. నేనిప్పుడు మరణించుచున్నాను. కాని మిర్జా గారు ఒక ప్రకటన తప్పక చేయుదురను విషయమును మంచిగా గుర్తుంచుకొనుము. మిర్జా గారిని తప్పక స్వీకరించవలెని నేను మీకు మరణాదేశమిచ్చుచున్నాను. అనగా వారింత స్థాయి ఆధ్యాత్మిక మహాపురుషులై యుండిరి. వారు 12 సం॥ల వరకు తమ బోధకుని సేవలో ఎడ్లతో నడిచే గిర్ని నడిపిరి.” (బోధకుడు ఎద్దు స్థానమున వీరిని పెట్టినారు కావచ్చును.) “12 సం॥ల వరకు అతని కొరకు పిండి పట్టిరి. అప్పుడు వారు ఆధ్యాత్మిక పాఠములు నేర్పసాగిరి.” (అనగా 12 సం॥ల వరకు ఎద్దు వలె గిర్నిలో పిండి పట్టిన తర్వాత వారికి ఆధ్యాత్మిక పాఠములు నేర్పసాగిరి.) ఇట్లనిరి. “అప్పుడు ఆధ్యాత్మికులనబడేవారు (ఆ కాలపు గురువులు, ఆధ్యాత్మికులనేబడే వారు) కూడ ప్రజలకు ఆధ్యాత్మిక విషయములు బోధించుటకు చాలా లోభితనముతో వ్యవహరించేవారు. కాని హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ విషయములన్నిటిని ప్రపంచమునకు చెప్పడమే కాకుండా వారి కంటే వేల రెట్లు అధికముగా చెప్పిరి. ప్రజలకు తెలియని విషయములు చెప్పిరి. ఈ విధముగా విద్యలను వారు ప్రపంచమంతటా వ్యాపింపజేసిరి. కాని హదీసులలో తెలిపినట్లు ప్రపంచము వాటిని గౌరవించలేదు.

(ఖుత్బాతె మహ్మూద్ సంపుటి 25 పుట 23,24)

## 127 వ జల్స సాలానా (వార్షిక సభ) ఖాదియాన్
## 23, 24, 25 డిశంబర్ 2022 తేదీలలో జరుగును. ఇన్షాఅల్లాహ్

సయ్యద్నా హ॥జ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 127వ జల్స సాలానా (వార్షిక సభ) ఖాదియాన్ కొరకు 23, 24, 25 డిశంబర్ 2022 (శుక్రవారం, శనివారము, ఆదివారము) తేదీలను ఆమోదించినారు. ఇప్పటి నుండే జమాఅత్ సభ్యులు ఈ పవిత్ర సభలో పాల్గొనుటకు సంకల్పించి సన్నాహాలు ప్రారంభించగలరు. ఈ ఆధ్యాత్మిక సభతో ప్రయోజనము పొందే అనుగ్రహము అల్లాహ్ మనందరికి కలిగించుగాక! ఈ వార్షిక మహా సభ అన్ని విధాలా విజయవంతమగుటకు, దీని ద్వారా సత్యవంతులు మార్గదర్శనము పొందాలని ప్రార్థనలు చేయగలరు. అల్లాహ్ మీకు ఉత్తమ ప్రతిఫలమందించు గాక!

**(నాజిర్ ఇస్లాహ్ విర్షాద్ దక్షిణ భారత దేశపు ఖాదియాన్)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz